**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:28 | బుధవారం అక్టోబర్ 14, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00

## చివరి నిమిషంలో ప్రశ్నపత్రం తయారీతో.. పేపర్ లీకేజీలకు చెక్!:



- ప్రశ్నపత్రాల లీకేజీ నివారణకు కొత్త విధానంపై నీలేకని సూచన.
- భారీ ప్రశ్నల బ్యాంక్ నుంచి చివరి నిమిషంలో పేపర్ రూపకల్పన.

2లో

## పద్మ అవార్డులతో సీఈసీలకు కాంగ్రెస్ ప్రయోజనాలు: పీయూష్ గోయల్



- కాంగ్రెస్ హయాంలో సీఈసీలకు పద్మ అవార్డులు, రాజకీయ పదవులు ఇచ్చారని ఆరోపణ.
- మాజీ సీఈసీ ఎంఎస్ గిల్‌కు పద్మ విభూషణ్ ఇచ్చారని వ్యాఖ్య.
- మాజీ సీఈసీ ఆర్కే త్రివేదిని గుజరాత్ గవర్నర్‌గా నియమించారని వెల్లడి.

2లో

# సింగరేణి కార్మికులకు 34 శాతం బోనస్ ప్రకటన



- గతేడాది మాదిరిగానే 34% బోనస్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం.
- ఒక్కో సింగరేణి ఉద్యోగికి రూ.1,53,912; ఒప్పంద కార్మికుడికి రూ.5,500.
- సింగరేణికి రూ.1,754 కోట్ల లాభాలు వచ్చినట్లు భట్టి విక్రమార్క వెల్లడి.

2లో

## పాఠశాలలకు స్థానిక వెండర్ల ద్వారానే సరకులు పంపాలి:



హైదరాబాద్: హాస్టళ్లలో సరకుల సరఫరా పీఎంయూ టెండర్లను రద్దు చేయాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. స్థానిక వెండర్ల ద్వారా సరకులు సరఫరా చేయాలన్నారు. పాఠశాల యూనిట్‌గా డీపీసీ ద్వారా స్థానిక వెండర్లకే బాధ్యత ఇవ్వాలన్నారు. అప్పుడే చిరు వ్యాపారులకు భవిష్యత్తు ఉంటుందని, విద్యార్థులకు కూడా నాణ్యమైన సరకులు అందుతాయని చెప్పారు. కమీషన్ల కోసం బ్లాక్‌లిస్ట్ సంస్థకు టెండర్ కట్టబెట్టడం దుర్మార్గమని ఆక్షేపించారు. పాత విధానాన్ని పునరుద్ధరించకపోతే పెద్ద ఎత్తున పోరాడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# స్థానిక ఎన్నికల సీట్ల సర్దుబాటుపై కూటమి చర్చలు

ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలపై కూటమి పార్టీల మధ్య చర్చలు.

- జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో తెదేపా నేతల భేటీ.
- భేటీలో పల్లా శ్రీనివాసరావు, నిమ్మల రామానాయుడు, నాదెండ్ల మనోహర్ తదితరులు.
- ఏయే స్థానాల్లో ఏ పార్టీ అభ్యర్థులను నిలబెట్టాలనే అంశంపై చర్చ.



2లో

## బాలుడి కిడ్నాప్ కేసును ఛేదించిన పోలీసులు.. ముగ్గురి అరెస్ట్



- అనపర్తిలో ఐదేళ్ల బాలుడి కిడ్నాప్ కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్.
- గత నెల 23న ఐఎల్‌టీడీ సెంటర్ వద్ద అదృశ్యమైన బాలుడు కృష్ణ.

2లో

## కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిన బాధ్యత ఈసీ, సీజేఐదా..?:

రాహుల్ గాంధీ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శ.

- అధికారం కోసం రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపణ.
- కాంగ్రెస్ ఓటమికి ఈసీ, సీజేఐ బాధ్యత వహించాలా? అని ప్రశ్న.
- అనుకూల ఆదేశాలు ఇవ్వలేదని సీజేఐని బెదిరిస్తున్నారని వ్యాఖ్య.
- భారత్ సోనియా కుటుంబ ప్రైవేట్ ఆస్తి కాదని ఘాటు విమర్శ.
- దేశంలో కాంగ్రెస్ నియంతృత్వ రాజకీయాలు సాగవని కిషన్‌రెడ్డి హెచ్చరిక.



2లో

## ఆమ్రపాలి పిటిషన్‌పై హైకోర్టులో తీర్పు రిజర్వ్



- ఐఏఎస్ ఆమ్రపాలి పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు తీర్పు రిజర్వ్.
- ఆమ్రపాలిని తెలంగాణకు బదిలీ చేయడాన్ని సమర్థించిన క్యాట్.
- క్యాట్ తీర్పుపై గతంలో స్టే విధించిన హైకోర్టు.
- కేంద్రం ఉత్తర్వులను సవాలు చేస్తూ గతంలో క్యాట్‌ను ఆశ్రయించిన ఆమ్రపాలి.
- ఆమ్రపాలిని తెలంగాణ క్యాడర్‌కు కేటాయించాలని క్యాట్ ఆదేశాలు.

2లో

## కనకదుర్గమ్మను దర్శించుకున్న సీఎం విజయ్



విజయవాడ: ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మను తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ (జవీ ఎఱయిఖుఎ) దర్శించుకున్నారు. చెన్నై నుంచి ప్రత్యేక విమానంలో విజయవాడ విమానాశ్రయానికి చేరుకున్న సీఎం విజయ్.. నేరుగా దుర్గమ్మను దర్శించుకునేందుకు వెళ్లారు. ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం పండితులు వేదాశీర్వచనం చేసి, అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. ఇవాళ రాత్రికి విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొననున్నారు. విజయ్ సీఎం హోదాలో తొలిసారి ఏపీకి రావడంతో.. ఆయన అభిమానులతో విజయవాడ నగరం కోలాహలంగా మారింది. పెద్ద ఎత్తున అభిమానులు విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయన ప్రయాణించిన కారు వెంట పరుగులు తీశారు.

# దసరా పండుగ ప్రాముఖ్యత



మొగల్తూరు అక్టోబర్ 13 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి

దసరా లేదా విజయదశమి హిందువులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే ముఖ్యమైన పండుగలలో ఒకటి. చెడుపై మంచి సాధించిన విజయానికి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి దసరా ప్రతీకగా నిలుస్తుంది.

దసరా పండుగ విశిష్టతలు

దుర్గాదేవి విజయం: పురాణాల ప్రకారం, దుర్గాదేవి మహిషాసురుడనే రాక్షసుడిని సంహరించి లోకాలకు శాంతిని ప్రసాదించింది. ఈ విజయానికి గుర్తుగా విజయదశమిని జరుపుకుంటారు.

శ్రీరాముడి విజయానికి గుర్తు: రామాయణం ప్రకారం, శ్రీరాముడు రావణుడిపై విజయం సాధించి సీతాదేవిని రక్షించాడు. ఈ సంఘటన కూడా దసరా పండుగతో ముడిపడి ఉంది.

చెడుపై మంచి విజయం: మనలోని అహంకారం, అసూయ, కోపం, ద్వేషం వంటి దుర్గుణాలను విడిచిపెట్టి సత్యం, ధర్మం, ప్రేమ, కరుణ వంటి సద్గుణాలను అలవరచుకోవాలని ఈ పండుగ సందేశమిస్తుంది.

# కరెంట్ షాక్ తో రైతు మృతి



జనసముద్రం న్యూస్ అక్టోబర్ 13: డిండి :-

విద్యుత్ షాక్ కు గురై రైతు మృతి చెందిన ఘటన మంగళవారం నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలంలో చోటు చేసుకుంది. ఎస్ఐ బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం మాల్య తండా గ్రామానికి చెందిన రాత్లావత్ శివ వయస్సు 50 తన వ్యవసాయ పొలానికి నీరు పారించడానికి మోటార్ ఆన్ చేయడానికి వెళ్ళగా విద్యుత్ సరఫరాలో సమస్య తలెత్తడంతో ట్రాన్స్ఫార్మర్ స్విచ్ ఆఫ్ చేసి మరమత్తులు చేపట్టిన అనంతరం ఆన్ చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ కు గురై అక్కడికక్కడే శివ మరణించినట్లు తెలిపారు. మృతుడి భార్య అచ్చాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.



# సింగరేణి కార్మికులకు 34 శాతం బోనస్ ప్రకటన

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం బోనస్ ప్రకటించింది. గతేడాది మాదిరిగానే 34 శాతం బోనస్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఒక్కో సింగరేణి ఉద్యోగికి రూ.1,53,912 వస్తుందని వివరించారు. ఒప్పంద కార్మికులకు ఒక్కొక్కరికి రూ.5,500 చొప్పున ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. సింగరేణికి రూ.1,754 కోట్ల మేర లాభాలు వచ్చినట్లు వెల్లడించారు.

# ఆమ్రపాలి పిటిషన్‌పై హైకోర్టులో తీర్పు రిజర్వ్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ఐఏఎస్ అధికారిణి ఆమ్రపాలి దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. ఆమ్రపాలిని తెలంగాణకు బదిలీ చేయడాన్ని కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్ (క్యాట్) సమర్థించింది. ఈ తీర్పుపై హైకోర్టు స్టే విధించింది. ఉన్నత న్యాయస్థానం తీర్పును.. అదే కోర్టులో ఆమ్రపాలి సవాల్ చేశారు. తాజాగా వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది.

రాష్ట్ర విభజన నేపథ్యంలో ఆమ్రపాలిని ఏపీ క్యాడర్‌కు కేటాయించగా.. ఆమెను తెలంగాణ క్యాడర్‌కు కేటాయించాలంటూ రెండు రాష్ట్రాల ప్రభుత్వాలకు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. కేంద్రం జారీ చేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ ఆమ్రపాలి క్యాట్‌లో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై క్యాట్ విచారణ చేపట్టి తీర్పు వెలువరించింది. ఆమ్రపాలిని ఏపీకి కేటాయిస్తూ కేంద్రం జారీ చేసిన ప్రొసీడింగ్స్‌ను రద్దు చేస్తూ ఆమెను తెలంగాణకు కేటాయించాలని ఆదేశాలు జారీ చేసింది. దీనిపై గతంలో హైకోర్టు స్టే విధించింది.

# కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిన బాధ్యత ఈసీ, సీజేఐదా..?: కిషన్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: ప్రతిపక్ష నేత బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని రాహుల్‌గాంధీపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. అధికారం కోసం రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేసేలా రాహుల్ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. దిల్లీలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. “పార్లమెంట్‌లో విపక్షాలు నవ్వులపాలవ్వడం దేశ ప్రజలు చూశారు. ఇప్పుడు మోదీ, అమిత్‌షా, మోహన్ భాగవత్, అజిత్ ఢోబాల్ దేశానికి ద్రోహం చేస్తున్నారని కాంగ్రెస్ నేతలు విమర్శలు చేస్తున్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి కూడా గద్దె దిగాలని కోరుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ఓడితే.. ఈసీ, సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌ది బాధ్యతా?. ఆ పార్టీని గెలిపించాల్సిన బాధ్యత ఈసీ, సీజేఐదా..? మీకు అనుకూలంగా ఆదేశాలు ఇవ్వలేదని సీజేఐని బెదిరిస్తున్నారు. భారత్ ఏమైనా సోనియా కుటుంబ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాపర్టీనా?. భారత్‌లో కాంగ్రెస్ మార్కు, నియంతృత్వపు రాజకీయం నడవదు” అని కిషన్‌రెడ్డి హెచ్చరించారు.

# స్థానిక ఎన్నికల సీట్ల సర్దుబాటుపై కూటమి చర్చలు

మొదటిపేజీ తరువాయి

అమరావతి: ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి సీట్ల సర్దుబాటుపై కూటమిలో చర్చలు కొనసాగుతున్నాయి. జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో తెదేపా ముఖ్యనేతలు భేటీ అయ్యారు. తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి నిమ్మల రామానాయుడు, జనసేన తరఫున మంత్రి నాదెండ్ల మనోహర్, వంశీ కృష్ణ, చిల్లపల్లి శ్రీనివాస్ తదితరులు భేటీలో పాల్గొన్నారు. సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఆధ్వర్యంలో చర్చలు జరిపిన నేతలు.. ఏయే చోట్ల ఏ పార్టీ తరఫున అభ్యర్థులను బరిలోకి దించాలన్నదానిపై చర్చించారు. తాజాగా.. పవన్ కల్యాణ్‌తో ఆయా పార్టీల ముఖ్యనేతలు చర్చిస్తున్నారు.

## ఏపీ మహిళా కమిషన్ సభ్యురాలిగా స్వాతి రెడ్డి



అమరావతి: ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ సభ్యురాలిగా స్వాతి రెడ్డి అలియాస్ గౌతమి శ్వేత కోటను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆమె గత వైకాపా ప్రభుత్వం హయాంలో ఆ పార్టీ సోషల్ మీడియా వేధింపులకు గురయ్యారు. ఆ సమయంలో వేలాది ట్రోల్స్‌ను తట్టుకుని తెదేపా తరఫున పోరాడారు.

## మధిర తహసీల్దార్ వారి కార్యాలయంలో తహసీల్దార్ మరియు దెందుకూరు గ్రామ సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు గారి ఆధ్వర్యంలో లో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

జనసముద్రం న్యూస్ ప్రతినిధి
మధిర అక్టోబర్ 13,



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి పథకం కింద మధిర పరిధిలోని దెందుకూరు గ్రామానికి చెందిన లబ్ధిదారులు పగిడిపల్లి శారమ్మ (భర్త అబ్రహం), మరియు ఆదిమూలం రాధా (భర్త ఆంజనేయులు) లకు మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాళ్లబండి రాంబాబు గారు మరియు దెందుకూరు గ్రామ సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు గారి ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి ఆర్థిక సహాయం చెక్కులను అందజేశారుఈ సందర్భంగా అధికారులు, దెందుకూరు గ్రామ సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థికంగా అండగా నిలవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఆర్థిక సాయం అందుకున్న లబ్ధిదారులు ఈ సందర్భంగా ప్రభుత్వానికి తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయ్ కుమార్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు ఐ యన్ టి యూ సి కోరంపల్లి చంటి మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# చివరి నిమిషంలో ప్రశ్నపత్రం తయారీతో..

మొదటిపేజీ తరువాయి

ప్రశ్నపత్రాల లీకేజీ కట్టడిపై ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు, పరీక్షల సంస్కరణలపై ఏర్పాటైన టాస్క్‌ఫోర్స్‌కు నేతృత్వం వహిస్తున్న నందన్ నీలేకని (చీఖఅఝఅ చీఐశ్రీవఝఅఱ) కీలక వ్యాఖ్యలు చేశారు. ముందుగానే తయారు చేసిన పేపర్‌కు బదులు.. ఒక పెద్ద క్వశ్చన్ బ్యాంక్ నుంచి చివరి నిమిషంలో ప్రశ్నపత్రాన్ని రూపొందించడమనేది ఈ సమస్యను అరికట్టేందుకు ఒక మార్గమని చెప్పారు. దిల్లీలో ‘బ్లూమ్‌బర్గ్ న్యూ ఎకానమీ ఫోరమ్ 2026’ కార్యక్రమంలో ఆయన ఈమేరకు ప్రసంగించారు. పరీక్ష జరిగే రోజే కృత్రిమ మేధ తో పరీక్ష పత్రాన్ని రూపొందించగలమా? అని అడగ్గా.. ఆయన అవునని సమాధానమిచ్చారు.

“అసలు ఈ సమస్య ఎందుకు తలెత్తుతోందో దాని మూల కారణాలను గుర్తించి, ఒక క్రమబద్ధమైన విధానంతో పరిష్కరించవచ్చు. దీని కోసం సాంకేతికత వినియోగం అవసరం. మా కమిటీ ఇలాంటి వ్యవస్థాపరమైన సమస్యలన్నింటినీ పరిష్కరిస్తుంది. అదేవిధంగా అన్ని పరీక్షలను కంప్యూటర్ ఆధారిత పరీక్షలకు (జదీ) మార్చే అంశాన్ని కూడా పరిశీలిస్తోంది. మా సూచనలను అమలు చేయడానికి ప్రధాని ఎంతో ఆసక్తిగా ఉన్నారని భావిస్తున్నాను” అని నీలేకని తెలిపారు. సాంకేతికతను పెద్దఎత్తున అమలు చేస్తున్నప్పుడు.. అది ప్రజలందరికీ ఎలా ప్రయోజనకరంగా ఉంటుందనే దానిపై తాను ఎల్లప్పుడూ దృష్టి పెడతానని అన్నారు.

# పద్మ అవార్డులతో సీఈసీలకు కాంగ్రెస్ ప్రయోజనాలు:

మొదటిపేజీ తరువాయి

కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్లు వెల్లువెత్తుతోన్న తరుణంలో కేంద్రమంత్రి పీయూష్ గోయల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ పద్మ అవార్డులతో చీఫ్ ఎలక్షన్ కమిషనర్లకు లంచం ఇచ్చిందని ఆరోపించారు. ప్రధాని మోదీ ఆధ్వర్యంలోని ఎన్నికల కమిషనర్లందరూ స్వతంత్రంగా పనిచేశారన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు.

“కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఎన్నికల కమిషనర్లుగా పనిచేసిన అధికారులకు.. పదవీ విరమణ తర్వాత రాజకీయ పదవులు, పద్మ అవార్డులు ఇచ్చి ప్రయోజనం చేకూర్చింది. గత కొన్నిరోజులుగా రాహుల్ గాంధీ ద్వంద్వ వైఖరి, పిల్ల చేష్టలను చూస్తున్నాం. ఆయన పార్టీ ఈసీలకు ఎన్నికల్లో టిక్కెట్లు ఇచ్చింది. మాజీ సీఈసీ టీఎన్ శేషన్‌ను ఎల్‌కే ఆడ్వాణీకి వ్యతిరేకంగా నిలబెట్టింది. మాజీ సీఈసీ ఎంఎస్ గిల్‌కు పద్మ విభూషణ్ ఇచ్చింది. ఆ పార్టీ తనకు అనుకూలంగా ఉన్న ఈసీలందరికీ ప్రయోజనం చేకూర్చింది. 1986లో ఆర్కే త్రివేదిని గుజరాత్ గవర్నర్‌గా నియమించింది.

గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్షంగా నియామకాలు చేపట్టేది. సంబంధిత వర్గాలు ఎవరితోనూ సంప్రదింపులు, చర్చలు లేకుండా నియామకాలు చేపట్టేది. ఇలాంటి పరిస్థితుల్లోనే ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం 2023లో ఒక కొత్త చట్టాన్ని తీసుకువచ్చింది ఈ చట్టం కింద ప్రతిపక్ష నాయకుడు ఎంపిక కమిటీలో సభ్యుడిగా ఉన్నారు” అని గోయల్ వెల్లడించారు.

## బాలుడి కిడ్నాప్ కేసును ఛేదించిన పోలీసులు..

# ముగ్గురి అరెస్ట్

మొదటిపేజీ తరువాయి

అనపర్తి గ్రామీణం : ఐదేళ్ల బాలుడిని కిడ్నాప్ చేసిన కేసులో ముగ్గురు నిందితులను అనపర్తి పోలీసులు అరెస్ట్ చేశారు. తూర్పుగోదావరి జిల్లా అనపర్తి సీఐ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజమహేంద్రవరం ఈస్ట్ జోన్ డీఎస్పీ బి.విద్య ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అనపర్తి శివారులో గుడారాలు వేసుకుని జీవనం సాగిస్తున్న రాసూరు బ్రహ్మరాజు-పద్మ దంపతుల చిన్న కుమారుడు కృష్ణ (5) గత నెల 23న అనపర్తి ఐఎల్‌టీడీ సెంటర్ వద్ద అదృశ్యమయ్యాడు. ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో బాలుడి తల్లిదండ్రులు అదే రోజు రాత్రి అనపర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు 5 ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చేపట్టారు.

సాంకేతిక ఆధారాల సహాయంతో పరిశీలిస్తూ దాదాపు 15 రోజుల పాటు శ్రమించి బాలుడు పిఠాపురంలో ఉన్నట్లు గుర్తించారు. ద్వారపూడికి చెందిన ఇండుగమల్లి కుమారి, పిఠాపురం ఇందిరానగర్‌కు చెందిన మొర్తా నాగార్జున, కోరుకొండకు చెందిన పాత నేరస్థుడు, రౌడీషీటర్ ఏడిద విజయ్‌కుమార్ కలిసి ఈ కిడ్నాప్‌నకు పాల్పడినట్లు డీఎస్పీ విద్య చెప్పారు. బాలుడిని హైదరాబాద్ తరలించి విక్రయించడానికి సిద్ధమవుతున్నారన్న పక్కా సమాచారంతో పోలీసులు పిఠాపురం ఇందిరానగర్‌లోని నాగార్జున ఇంటిపై దాడి చేసి బాలుడిని సురక్షితంగా రక్షించారు. ఈ కేసును విజయవంతంగా ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన పోలీసులను డీఎస్పీ విద్య అభినందించారు.

## భక్తులకు సమగ్ర సమాచారం.. సేవల్లో అత్యాధునిక సాంకేతికత: తితిదే ఐటీ జీఎం వేంకటేశ్వర్లు నాయుడు




తిరుమల: తిరుమలకు విచ్చేసే భక్తులకు సమగ్ర సమాచారం, మెరుగైన సేవలు అందించేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా వేంకటాద్రి యాప్‌ను ప్రారంభించినట్లు తితిదే ఐటీ జీఎం వేంకటేశ్వర్లు నాయుడు తెలిపారు. మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భక్తుల సౌకర్యార్థం తితిదే విస్తృతంగా ఐటీ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిందని చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దర్శన క్యూలైన్ల నిర్వహణను ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. త్వరలో అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద ఆటోమేటెడ్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ (ూచీూ=) వ్యవస్థను అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. అత్యాధునిక టెక్నాలజీ సాయంతో ట్రాఫిక్ నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వివరించారు. శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో గరుడ సేవ రోజున గ్యాలరీ పాసుల జారీకి క్యూఆర్ కోడ్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.

### రూ.300 దర్శన టికెట్లపై దుష్ప్రచారాన్ని నమ్మవద్దు

రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల బుకింగ్‌పై సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న దుష్ప్రచారాన్ని భక్తులు నమ్మవద్దని వేంకటేశ్వర్లు నాయుడు విజ్ఞప్తి చేశారు. టికెట్లు పరిమిత సంఖ్యలో అందుబాటులో ఉండగా, వాటికి పదిరెట్లు అధికంగా డిమాండ్ ఉండటంతో టికెట్లు లభించకపోవడాన్ని వెబ్‌సైట్‌లో సమస్యగా భావిస్తున్నారని తెలిపారు. దర్శన టికెట్ల బుకింగ్‌పై సందేహాలుంటే తితిదే అధికారిక హెల్ప్‌లైన్‌ను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తితిదే సీపీఆర్వో డాక్టర్ టి. రవి, శ్వేత డైరెక్టర్ డాక్టర్ వేమా వేంకటరత్నం పాల్గొన్నారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రీ-సర్వే,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13, 2026:** భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడంతో పాటు భూముల హద్దులను పక్కాగా నిర్ధారించి, భూ రికార్డులలో పారదర్శకత లక్ష్యంగా ప్రభుత్వం రీ-సర్వే కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూరు మండలం కోనంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన సమగ్ర భూ సర్వే అవగాహన సదస్సుకు మండల తహసిల్దార్ మల్లికార్జున్, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే లో భాగంగా జిల్లాలోని ప్రతి మండలంలో తొలి విడతగా 2 గ్రామాలను ఎంపిక చేసి ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పాత భూ రికార్డులలోని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, భూముల విస్తీర్ణం, హద్దులు, యాజమాన్య వివరాలకు సంబంధించి ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. కొన్ని సందర్భాలలో వాస్తవంగా ఉన్న భూమి కంటే రికార్డులలో ఎక్కువ విస్తీర్ణం నమోదవడం, భూమి ఎక్కువగా ఉన్నప్పటికీ రికార్డులలో తక్కువగా నమోదవడం, భూ ఆక్రమణలు, హద్దుల వివాదాలు, గ్రామాల సరిహద్దులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని. రీ-సర్వే ద్వారా ప్రతి భూమిని క్షేత్రస్థాయిలో కొలిచి, హద్దులను సాంకేతిక పరికరాల సహాయంతో వాస్తవ విస్తీర్ణాన్ని నిర్ధారించి సంబంధిత రికార్డులు, మ్యాపులను సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల సరిహద్దులలో ప్రభుత్వ భూములు, ఇతర భూముల ఆక్రమణలకు సంబంధించిన సమస్యలను రీ-సర్వే ద్వారా గుర్తించి, నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు





చర్యలు తీసుకుంటామని తెలిపారు. రీ-సర్వే నిర్వహించే తేదీకి సంబంధించి భూయజమానులకు ముందుగానే నోటీసులు అందజేయడం జరుగుతుందని, భూముల కొలతలు నిర్వహించే తేదీకి కనీసం వారం రోజుల ముందే సమాచారం అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నోటీసులో పేర్కొన్న తేదీన భూయజమానులు తప్పనిసరిగా తమ భూముల వద్ద అందుబాటులో ఉండాలని, వాస్తవ హద్దులను సర్వే సిబ్బందికి చూపించి, రికార్డులలో నమోదైన విస్తీర్ణం, క్షేత్రస్థాయిలో ఉన్న విస్తీర్ణాన్ని పరిశీలించుకోవాలని తెలిపారు. రీ-సర్వే పూర్తయిన అనంతరం ప్రతి భూమికి సంబంధించిన హద్దులు, విస్తీర్ణం, యాజమాన్య వివరాలతో మ్యాపులు రూపొందిస్తామని, భవిష్యత్తులో భూముల క్రయవిక్రయాలు జరిగినప్పుడు సంబంధిత రికార్డులు, మ్యాపుల ఆధారంగా భూమి బదిలీ వివరాలను నమోదు చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. తద్వారా భూముల హద్దుల విషయంలో తలెత్తే వివాదాలను తగ్గించడంతో పాటు, భూముల యాజమాన్య వివరాలను స్పష్టంగా నిర్వహించేందుకు వీలు కలుగుతుందని తెలిపారు. భూముల రికార్డుల నిర్వహణ మరింత పారదర్శకంగా మారుతుందని తెలిపారు. భూయజమానుల సహకారం ఉంటే నిర్ణీత సమయంలో సర్వే పూర్తి చేసి, సంబంధిత మ్యాపులను సిద్ధం చేయడంతో పాటు, నిబంధనల ప్రకారం కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల జారీకి చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. జిల్లాలోని నెన్నెల మండలంలోని 2 గ్రామాలలో, తాండూరు మండలంలోని రాంపూర్ గ్రామంలో రీ-సర్వే నిర్వహించగా, సుమారు 95 శాతం వరకు సమస్యలు పరిష్కారమయ్యాయని, వారసత్వంగా వచ్చిన భూముల పంపకం, కుటుంబ సభ్యుల మధ్య భూముల వాటాల విషయంలో ఒప్పందాలు లేకపోవడం వంటి కొన్ని సమస్యలు మినహా, అనేక భూ వివాదాలను పరిష్కరించేందుకు రీ-సర్వే దోహదపడిందని తెలిపారు.

అంతకుముందు మండల కేంద్రంలో కొనసాగుతున్న వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహ నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను పరిశీలించి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. గోదావరి పుష్కర ఘాట్ పనులను మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ తో కలిసి పరిశీలించి పనులు వేగవంతం చేయాలని తెలిపారు. చెన్నూర్ మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అమృత్ 2.0 పథకం పనులను పరిశీలించి పనులను వేగవంతం చేసి ప్రతి ఇంటికి నిరంతరం త్రాగునీరు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలంలోని సోమనపల్లి లో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్--2026 ప్రక్రియను వేగవంతం చేయాలి,

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13, 2026:** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ 2026 లో భాగంగా మ్యాపింగ్ కాని, అనమలిస్ ఓటర్ల నుండి ధ్రువపత్రాల స్వీకరణ, పరిశీలన ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని కాసిపేట మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఎస్. ఐ. ఆర్, ప్రక్రియ నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ ఎస్. ఐ. ఆర్, 2026 హియరింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, ఎన్నికల సంబంధిత పనులలో ఎలాంటి జాప్యం జరగకుండా బూత్ స్థాయి అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్దేశిత లక్ష్యాలను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని తెలిపారు. మండలంలోని దేవాపూర్ గ్రామపంచాయతీని సందర్శించి గ్రామంలో పారిశుధ్య నిర్వహణ,





పంచాయతీ రికార్డులు, ఇతర పరిపాలనా అంశాలను పరిశీలించారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచడంతో పాటు, గ్రామపంచాయతీ పరిధిలోని రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎస్ఐఆర్ - 2026 ప్రక్రియలో భాగంగా బిఎల్ఓలు సేకరించిన ఎస్ఐఆర్ ఫారాలను క్షుణ్ణంగా ధ్రువీకరించి, సంబంధిత వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఫారాల పరిశీలన, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను వేగవంతం చేసి, నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. విధులలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని తెలిపారు. ఈ-పంచాయతీ పోర్టల్ ద్వారా నిరుద్యోగ యువత నమోదు కోసం అందిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం ధ్రువీకరించి, అర్హులైన వారికి సంబంధిత సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పన్నుల వసూళ్లను లక్ష్యాలకు అనుగుణంగా చేపట్టాలని, పంచాయతీ ఆదాయ వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ, గ్రామ అభివృద్ధి పనులకు అవసరమైన నిధుల సమీకరణపై దృష్టి సారించాలని తెలిపారు. పశు వైద్యశాల సందర్శించి అందిస్తున్న సేవలను పరిశీలించారు. పశుపోషకులకు అవసరమైన పశువైద్య సేవలు సకాలంలో అందేలా చూడాలని సిబ్బందికి సూచించారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న వి.ఓ. నూతన భవనాలను పరిశీలించి, నిర్మాణ పనులలో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులను పూర్తి చేయాలని తెలిపారు. ఈ పర్యటనలో మండల తహసిల్దార్ సునీల్ పాండే, దేవాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ సిడాం రాందాస్, గ్రామ పంచాయతీ అధికారులు, బూత్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి అనుగ్రహం చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలి

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి అక్టోబర్ 13**

చందుర్తి మండలం రామన్నపేట తిమ్మాపూర్ ఆశిరెడ్డిపల్లి ఏర్పాటు చేసిన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన చల్మెడ లక్ష్మీనరసింహారావు

దేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం రామన్నపేట తిమ్మాపూర్ ఆశిరెడ్డిపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు

ఈ సందర్భంగా ఆయన భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు చేసి ప్రజలందరిపై దుర్గామాత



కరుణాకటాక్షాలు ఉండాలని ప్రార్థించారు ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు

దేవి నవరాత్రి ఉత్సవాలు భక్తి ఆధ్యాత్మికతకు ప్రతీకలని ఇలాంటి పండుగలు ప్రజల మధ్య ఐక్యతను సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు అమ్మవారి ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలని ప్రజలందరికీ మంచి జరగాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య సర్పంచ్ లు కాపిల్ల శంకర్ పోతరాజు భారతి నగేష్ సీనియర్ నాయకులు తిప్పని శ్రీనివాస్ కిషన్ రావు దప్పుల అశోక్ చిలకపెంటయ్య రమేష్ గౌడ్ సమీర్ ఆశిరెడ్డిపల్లి నాయకులు బోజ్జ దేవరాజు ఏక్కల దేవి మహేందర్ బత్తుల కమలాకర్ ప్రసాద్ దుమ్ము ఆనంద్ ఇస్మాయిల్ రమేష్ తిరుపతి పటేల్ మల్లయ్య రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.

# దసరా సెలవులలోనూ హెల్త్‌కేర్ విద్యార్థులకు వృత్తి విద్యా శిక్షణ...

**•సమగ్ర శిక్ష అభియాన్‌లో భాగంగా ఆసుపత్రులలో ప్రాక్టికల్ శిక్షణ..**

**దామరచర్ల మండలం.అక్టోబర్ 13.(జనసముద్రం న్యూస్):** మండల పరిదిలోని బొత్తలపాలెం తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల బొత్తలపాలెంకు చెందిన హెల్త్‌కేర్ విద్యార్థులు దసరా సెలవులలోనూ ఆసుపత్రులలో వృత్తి విద్యా శిక్షణ పొందుతున్నారు,సమగ్ర శిక్ష అభియాన్‌లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలలలో ప్రవేశపెట్టిన వృత్తి విద్యా కోర్సుల ద్వారా విద్యార్థులకు ప్రాయోగిక పరిజ్ఞానాన్ని అందిస్తున్నారు,ఇట్టి శిక్షణలో భాగంగా విద్యార్థులు




ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,నర్సింగ్ హోమ్‌లు,ఆసుపత్రులలో వైద్య సేవలను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ రోగుల సంరక్షణ,వైద్య పరికరాల వినియోగం,ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు,రోగులకు అవసరమైన సేవలు వంటి అంశాలను నేర్చుకుంటున్నారు,తరగతి గదిలో నేర్చుకున్న పాఠాలను ఆచరణలో పెట్టడం ద్వారా తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకుంటున్నారు,ప్రభుత్వం ప్రవేశపెట్టిన వృత్తి విద్యా కోర్సులు విద్యార్థులకు భవిష్యత్తులో ఉపాధి అవకాశాలను కల్పించడంతో పాటు స్వయం ఉపాధి సాధించేందుకు తమ కాళ్లపై తాము నిలబడేందుకు విద్యార్థుల్లో వృత్తి నైపుణ్యాలను పెంపొందించి భవిష్యత్తులో నిరుద్యోగ సమస్యను తగ్గించే లక్ష్యంతో ప్రభుత్వ విద్యాసంస్థల్లో వృత్తి విద్యకు ప్రాధాన్యత ఇస్తుండటంతో ఇట్టి కార్యక్రమాన్ని బొత్తలపాలెం తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ పోతురాజు నరహరి హెల్త్‌కేర్ ట్రైనర్ దుర్గ నిరంతరం పర్యవేక్షిస్తూ విద్యార్థులకు తగిన మార్గదర్శకత్వం అందిస్తున్నారు,విద్యార్థులు ఆసక్తితో శిక్షణలో పాల్గొంటూ భవిష్యత్తులో ఆరోగ్య రంగంలో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని వారు ఆకాంక్షించారు.

# ప్రభుత్వ పాఠశాలలో క్రీడా గ్రౌండ్ కబ్జా

**- నిలదీసిన గ్రామస్తులు**

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 13**

కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామంలో ప్రభుత్వ హై స్కూల్ పాఠశాల ఆవరణంలో 5.20 ఎకరాల కాంపౌండ్ వాల్ ఉండగా కాంపౌండ్ వాల్ కుల కొట్టి దాదాపు 1000 గజాలు లోపలికి జరిపి కొత్త కాంపౌండ్ వాళ్ళు నిర్మిస్తున్నారు.తర్నికల్ గ్రామస్తులు పూర్వ విద్యార్థులు ఈ సమాచారాన్ని తెలుసుకొని పాఠశాల హెడ్మాస్టర్ ను నిలదీయగా తర్నికల్ సర్పంచ్ చెన్ రెడ్డి వరలక్ష్మి వారి భర్త పవన్ కుమార్ రెడ్డి గోడ కూలగొట్టడం జరిగిందని చెప్పారు మరియు టేకు చెట్లను వేపచెట్లును కొట్టివేయడం జరిగింది.పూర్వ విద్యార్థులు గ్రామస్తులు పాఠశాలకు సంబంధించిన కాంపౌండ్ వాళ్ళు ఎవ్వరూ కూలగొట్టకూడదు అని హెడ్మాస్టర్ కు వినతి పత్రం అందించారు. ఉపాధ్యాయులు ధర్మేంద్రరావుకు అక్రమంగా పారి గోడలు పనులను పట్టడం నిలిపి వేస్తామని చెప్పడం జరిగింది.మళ్లీ పవన్ కుమార్ రెడ్డి. హెడ్మాస్టర్ ధర్మేంద్రరావు.వారి అనుచరుల తో గోడపనులను మళ్లీ నిర్మించడానికి పనులు ప్రారంభించారు.మళ్లీ ఎందుకు ప్రారంభిస్తున్నారు అని మల్ల తెల్లారి రోజు గ్రామస్తులు పూర్వ విద్యార్థులు అడగగా నేను అట్లే నిర్మిస్తాను చెట్లను కూడా కొట్టివేస్తాను ఏం చేసుకుంటారో చేసుకోండి నా ఇష్టం వచ్చినట్టు నేను కడతాను నా ఇష్టారాజ్యం నాది అని పవన్ కుమార్ రెడ్డి. ఉప సర్పంచ్ ఎ భాస్కర్ వారి అనుచారు తో మళ్ళి గోడ పనులు ప్రారంభించడం



మొదలుపెట్టారు.ఈ సందర్భంగా తర్నికల్ గ్రామ ప్రజలు మా పాఠశాల ఆట స్థలాలను ఎవరు కూడా కుల కుట్టకూడదు చెట్లను కోట్టకూడదు అని కోరుతూ ఎంఈఓ కు ఎంపీడీవోకు ఎమ్మార్వోకు వినతి పత్రం అందించారు. ఎమ్మార్వో ఎంపీడీవో అనుకూలంగా స్పందించి గ్రామస్తులకు అండగా ఉంటామని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల కమిటీ మెంబర్ గొడుగు పరమేష్.గోరేటి చెన్నయ్య.ఎండి రుక్మోద్దీన్.వనం వీరస్వామి.సురేందర్ గౌడ్.టైలర్ సురేష్ గౌడ్.చంద్రయ్య.గొడుగు భానుచందర్.బాచ్చలకూర శ్రీశైలం.కిరణ్ కుమార్ రెడ్డి.బి మాణిక్యరావు.కే అరవింద్.బి ప్రశాంత్ గౌడ్.పేరే కృష్ణ.నబి రసూల్.రవి.అయోధ్య.

వెంకటేష్.మహేందర్.హుస్సేన్.రాజు.వెంకటేష్.శ్రీకాంత్ .బాలస్వామి.నవీన్ గౌడ్.శివ కృష్ణ.సురేందర్. దస్తగిరి.రవి.బాలకృష్ణ.భాను గౌడ్.కిరణ్.వీరయ్య.పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దేవత్ పల్లిలో అమ్మవారి బంగారు ముక్కుపుడక టోకెన్ డ్రా



**•రూ.501తో టోకెన్ అక్టోబర్ 22న ముఖ్య అతిథి సమక్షంలో డ్రా**

**•టోకెన్ల పూర్తి వివరాల కోసం నిర్వాహకులను సంప్రదించండి**

**జన సముద్రం న్యూస్ । నల్లగొండ । నాంపల్లి । దేవత్ పల్లి।అక్టోబర్ 13**

నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం దేవత్ పల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో యువశక్తి అసోసియేషన్ ఆధ్వర్యంలో అమ్మవారి బంగారు ముక్కుపుడక టోకెన్ డ్రా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.అమ్మవారి ఆశీస్సులతో నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో భాగంగా రూ.501 చెల్లించి టోకెన్ పొందే అవకాశం కల్పిస్తున్నట్లు అసోసియేషన్ నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 22వ తేదీన ముఖ్య అతిథి సమక్షంలో డ్రా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.




### రూ.501తో టోకెన్ పొందే అవకాశం

యువశక్తి అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమం గ్రామంలో ఆసక్తిని కలిగిస్తోంది. రూ.501 చెల్లించి టోకెన్ పొందిన వారిలో డ్రా ద్వారా విజేతను ఎంపిక చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ డ్రాలో అమ్మవారి బంగారు ముక్కుపుడకను బహుమతిగా అందించనున్నట్లు పేర్కొన్నారు.టోకెన్ తీసుకోవాలనుకునే ఆసక్తి ఉన్నవారు నిర్వాహకులను సంప్రదించి కార్యక్రమానికి సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకోవాలని సూచించారు.

### అక్టోబర్ 22న ముఖ్య అతిథి సమక్షంలో డ్రా

ఈ నెల 22వ తేదీన ముఖ్య అతిథి సమక్షంలో డ్రా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమానికి సంబంధించిన నిబంధనలు విజేత ఎంపిక విధానం డ్రా నిర్వహించే ప్రదేశం సమయం వంటి వివరాలను ముందుగానే తెలియజేయనున్నట్లు పేర్కొన్నారు.డ్రాలో పాల్గొనే వారు తమ టోకెన్లను భద్రంగా ఉంచుకోవాలని సూచించారు.

### అమ్మవారి ఆశీస్సులతో కార్యక్రమం

గ్రామ ప్రజలందరిపై అమ్మవారి కృపాకటాక్షాలు ఉండాలని ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు.గ్రామంలో ఐక్యత సోదరభావం పెంపొందించేలా కార్యక్రమాలను నిర్వహించాలనే ఉద్దేశంతో యువశక్తి అసోసియేషన్ ముందుకు వచ్చినట్లు పేర్కొన్నారు.

### బంగారు ముక్కుపుడక వివరాలు తెలుసుకోవాలి

టోకెన్ తీసుకునే ముందు బహుమతిగా అందించే బంగారు ముక్కుపుడక బరువు నాణ్యత బంగారం స్వచ్ఛత విజేత ఎంపిక విధానం డ్రా నిబంధనలు బహుమతి అందజేసే ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలను నిర్వాహకుల వద్ద తెలుసుకోవాలని సూచించారు.అలాగే డ్రా తేదీ సమయం వేదిక వివరాలను నిర్ధారించుకోవాలని తెలిపారు.

### టోకెన్ల పూర్తి వివరాల కోసం సంప్రదించండి

దేవత్‌పల్లి గ్రామంలో యువశక్తి అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న అమ్మవారి బంగారు ముక్కుపుడక టోకెన్ డ్రా కు సంబంధించిన వివరాలు టోకెన్ల లభ్యత ఇతర నిబంధనల గురించి తెలుసుకోవడానికి కింది ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చని నిర్వాహకులు తెలిపారు.

యువశక్తి అసోసియేషన్ నిర్వాహకుల ఫోన్ నంబర్లు
9959630670
8143115112
7207040904
6301039475

పై నంబర్ల ద్వారా టోకెన్ కు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకోవాలని నిర్వాహకులు సూచించారు

# కోర్టుకు డుమ్మా కొట్టిన నిందితుడు అరెస్ట్ 14 రోజుల రిమాండ్

**జన సముద్రం న్యూస్ అక్టోబర్ 13.దేవరకొండ. జిల్లా. నల్గొండ**

కోర్టు విచారణకు వరుసగా గైర్హాజరవుతూ తప్పించుకు తిరుగుతున్న నిందితుడిని దేవరకొండ ఎక్సైజ్ పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారుఎక్సైజ్ ఎస్ హెచ్ ఓ తెలిపిన వివరాల ప్రకారం నల్గొండ జిల్లా, గుండ్లపల్లి మండలం, కుందేల్ బాయి తండాకు చెందిన కత్రావత్ బాలు, తండ్రి హర్య పై 2021లో దేవరకొండ ఎక్సైజ్ స్టేషన్‌లో గుడుంబా కేసు నమోదైంది. ఈ కేసు ప్రస్తుతం తుది తీర్పు దశకు చేరుకుంది.శిక్ష పడుతుందనే భయంతో నిందితుడు ఉద్దేశపూర్వకంగా 10 సార్లు కోర్టు వాయిదాలకు హాజరుకాకుండా పరారయ్యాడు. దీంతో దేవరకొండ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు అతనిపై నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది.కోర్టు ఆదేశాలతో రంగంలోకి దిగిన ఎక్సైజ్ బృందం మంగళవారం నిందితుడిని అదుపులోకి తీసుకుంది తనిఖీల్లో అతని వద్ద గుడుంబా తయారీకి నిల్వ ఉంచిన నల్లబెల్లం స్వాధీనం చేసుకున్నారు.అనంతరం నిందితుడిని కోర్టులో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారు



# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి,

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13, 2026:**
గ్రామపంచాయతీలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మండలం బూదకలాన్ గ్రామపంచాయతీ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. గ్రామంలో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టేందుకు ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్‌ను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని, గ్రామ




పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. గ్రామపంచాయతీకి నూతన భవన నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన స్థల సేకరణపై మండల తహసిల్దార్, అధికారులతో సమీక్షించి స్థల సమస్యను పరిష్కరించారు. గ్రామంలో నిర్మించిన కల్వర్టును, అవెన్యూ ప్లాంటేషన్‌ను పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పచ్చదనం పెంపొందించడం, పారిశుధ్య నిర్వహణ వంటి



అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామపంచాయతీల పరిధిలో అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని తెలిపారు.
ఈ పర్యటనలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రేణుకుంట్ల మహేందర్, మండల పంచాయతీ అధికారి కృష్ణవేణి, సర్పంచులు దాడి నగేష్, వంగ రాములు, సాగర్ల లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రీ-సర్వే,

**•భీమారం మండల తహసిల్దార్ ఎం. సదానందం,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13, 2026:**
భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడంతో పాటు భూముల హద్దులను పక్కాగా నిర్ధారించి, భూ రికార్డులలో పారదర్శకత లక్ష్యంగా ప్రభుత్వం రీ-సర్వే కార్యక్రమాన్ని చేపట్టిందని భీమారం మండల తహసిల్దార్ ఎం. సదా నందం అన్నారు, మంగళవారం భీమారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన ఆర్కపల్లి, గ్రామ సమగ్ర భూ సర్వే అవగాహన సదస్సుకు అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా భీమారం మండల తహసిల్దార్ ఎం. సదానందం, మాట్లాడుతూ రీ సర్వే లో భాగంగా , భీమారం మండలంలో నీ తొలి విడతగా 2 గ్రామాలను ఎంపిక చేసి ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పాత భూ రికార్డులలోని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, భూముల విస్తీర్ణం, హద్దులు, యాజమాన్య వివరాలకు సంబంధించి ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. కొన్ని సందర్భాలలో వాస్తవంగా ఉన్న భూమి కంటే రికార్డులలో ఎక్కువ విస్తీర్ణం నమోదవడం, భూమి ఎక్కువగా ఉన్నప్పటికీ రికార్డులలో తక్కువగా నమోదవడం, భూ ఆక్రమణలు, హద్దుల వివాదాలు, గ్రామాల సరిహద్దులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని. రీ-సర్వే ద్వారా ప్రతి భూమిని క్షేత్రస్థాయిలో కొలిచి, హద్దులను సాంకేతిక పరికరాల సహాయంతో వాస్తవ విస్తీర్ణాన్ని నిర్ధారించి సంబంధిత రికార్డులు,



మ్యాపులను సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల సరిహద్దులలో ప్రభుత్వ భూములు, ఇతర భూముల ఆక్రమణలకు సంబంధించిన సమస్యలను రీ-సర్వే ద్వారా గుర్తించి, నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రీ-సర్వే నిర్వహించే తేదీకి సంబంధించి భూయజమానులకు ముందుగానే నోటీసులు అందజేయడం జరుగుతుందని, భూముల కొలతలు నిర్వహించే తేదీకి కనీసం వారం రోజుల ముందే సమాచారం అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నోటీసులో పేర్కొన్న తేదీన భూయజమానులు తప్పనిసరిగా తమ భూముల వద్ద అందుబాటులో ఉండాలని, వాస్తవ హద్దులను సర్వే సిబ్బందికి చూపించి, రికార్డులలో నమోదైన విస్తీర్ణం, క్షేత్రస్థాయిలో ఉన్న విస్తీర్ణాన్ని పరిశీలించుకోవాలని తెలిపారు. రీ-సర్వే పూర్తయిన అనంతరం ప్రతి భూమికి సంబంధించిన హద్దులు, విస్తీర్ణం, యాజమాన్య వివరాలతో మ్యాపులు రూపొందిస్తామని, భవిష్యత్తులో భూముల క్రయవిక్రయాలు జరిగినప్పుడు సంబంధిత రికార్డులు, మ్యాపుల ఆధారంగా భూమి బదిలీ వివరాలను నమోదు చేసేందుకు అవకాశం



ఉంటుందని తెలిపారు. తద్వారా భూముల హద్దుల విషయంలో తలెత్తే వివాదాలను తగ్గించడంతో పాటు, భూముల యాజమాన్య వివరాలను స్పష్టంగా నిర్వహించేందుకు వీలు కలుగుతుందని తెలిపారు. భూముల రికార్డుల నిర్వహణ మరింత పారదర్శకంగా మారుతుందని తెలిపారు. భూయజమానుల సహకారం ఉంటే నిర్ణీత సమయంలో సర్వే పూర్తి చేసి, సంబంధిత మ్యాపులను సిద్ధం చేయడంతో పాటు, నిబంధనల ప్రకారం కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల జారీకి చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. జిల్లాలోని నెన్నెల మండలంలోని 2 గ్రామాలలో, తాండూరు మండలంలోని రాంపూర్ గ్రామంలో రీ-సర్వే నిర్వహించగా, సుమారు 95 శాతం వరకు సమస్యలు పరిష్కారమయ్యాయని, వారసత్వంగా వచ్చిన భూముల పంపకం, కుటుంబ సభ్యుల మధ్య భూముల వాటాల విషయంలో ఒప్పందాలు లేకపోవడం వంటి కొన్ని సమస్యలు మినహా, అనేక భూ వివాదాలను పరిష్కరించేందుకు రీ-సర్వే దోహదపడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమారం మండల డిప్యూటీ అంజమ్మ, జి పీ వోలు, సాగే ఓంకార్, సత్యనారాయణ, పెరుగు లచ్చయ్య, స్థానిక నాయకులు పోడేటి రవి, జర్పుల రాజ్ కుమార్, రైతులు సూరం సంజీవ్, సందెల తిరుపతి, పాల్గొన్నారు

# పశువైద్య రంగంలో డా: సి. కృష్ణారావు స్మారక ప్రతిష్ఠాత్మక పురస్కారం అందుకున్న డా: మనీషా పటేల్

**•ఉత్తమ పశువైద్యురాలికి అవార్డు ప్రదానం**

**(జనసముద్రశీ న్యూస్) జగిత్యాల జిల్లా**
తెలంగాణ రాష్ట్ర పశువైద్య రంగంలో విశిష్ట సేవలందిస్తున్న జగిత్యాల జిల్లాకు చెందిన పశు వైద్యాధికారిణి డా: కె. మనీషా పటేల్‌కు ప్రతిష్ఠాత్మకమైన డా: సి. కృష్ణారావు స్మారక ఉత్తమ పశువైద్యురాలిగా పురస్కారం లభించింది. హైదరాబాద్‌లోని శాంతినగర్ వెట్స్ హోమ్‌లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథి మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా మనీషా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. పశు వైద్య సేవలకు గుర్తింపుగా పురస్కారం డా: కొమ్మెర మనీషా పటేల్ ప్రస్తుతం జగిత్యాల జిల్లా



కోరుట్ల మండలంలోని మాదాపూర్ ప్రాథమిక పశు వైద్య కేంద్రంలో సహాయ శస్త్ర చికిత్స అదికారిణినిగా విధులు నిర్వహిస్తున్నారు. అదనంగా చౌలమద్ది పశువైద్య కేంద్రం బాధ్యతలను కూడా నిర్వర్తిస్తున్నారు.
పశువులకు అత్యవసర వైద్య సేవలు అందించడం పశువ్యాధుల నియంత్రణ టీకా కార్యక్రమాల నిర్వహణ పశుపోషకుల సంక్షేమం గ్రామీణ ప్రాంతాల్లో పశుసంపద అభివృద్ధికి ఆమె చేస్తున్న విశిష్ట కృషిని గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా డా: మనీషా పటేల్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పురస్కారం తనపై బాధ్యతను మరింత పెంచిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత అంకిత భావంతో పశువైద్య సేవలు అందిస్తూ పశుపోషకుల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. తన విజయానికి సహకరించిన కుటుంబ సభ్యులు పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారులు సహచర వైద్యులు సిబ్బంది పశు పోషకులు ప్రజాప్రతినిధులు ప్రజలు పాత్రికేయులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రాజకీయ లబ్ధి కోసమే ఎస్ఐఆర్‌పై ఆందోళనలు : మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోలేటి భవాని శంకర్.

**జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి , అక్టోబర్ 13.**
ఎస్ఐఆర్ (ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ) ప్రక్రియపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆందోళనలు రాజకీయ లబ్ధి కోసమేనని, అధికారంలో ఉన్నవారిని అప్రతిష్టపాలు చేయడమే వాటి ప్రధాన ఉద్దేశమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన సీనియర్ నాయకుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోలేటి భవాని శంకర్ విమర్శించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.
భారతదేశంలో ఎస్ఐఆర్ ప్రక్రియ కొత్తగా చేపట్టింది కాదని, సుమారు 20 సంవత్సరాల క్రితం కూడా ఇటువంటి ప్రక్రియ జరిగిందని పేర్కొన్నారు. అప్పట్లో సామాజిక మాధ్యమాలు నేటి స్థాయిలో ప్రాచుర్యంలో లేకపోవడంతో ఈ అంశం ప్రజల్లో విస్తృతంగా చర్చకు రాలేదని తెలిపారు.



ఎక్కడైనా ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగినట్లు అనుమానం ఉంటే, సంబంధిత పోలింగ్ బూత్ వివరాలను సేకరించి ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. అయితే, నిర్దిష్టమైన లోపాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లకుండా దేశవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునివ్వడం, కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేయడంతో పాటు ఎన్నికల కమిషన్, కమిషనర్ల తొలగింపును డిమాండ్ చేయడం సమంజసం కాదని అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల ప్రక్రియపై అభ్యంతరాలు ఉంటే వాటిని రాజ్యాంగబద్ధమైన మార్గాల్లో పరిష్కరించుకోవాలని సూచించారు.
గ్రామాల్లోని సామాన్య ప్రజలకు సైతం అర్థమయ్యే అంశాలు రాజకీయ పార్టీల నాయకులకు తెలియవని అనుకోవడం సరికాదని, రాజ్యాంగబద్ధమైన ఎన్నికల వ్యవస్థపై విమర్శలు చేసే ముందు తగిన ఆధారాలతో సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోలేటి భవాని శంకర్ కోరారు.

## కందుకూరులో ట్రాఫిక్ చలాన్లపై ప్రజల ఇబ్బందులు పరిష్కరించాలి

**•ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి దృష్టికి సమస్యలు తీసుకెళ్లిన సామ మహేందర్ రెడ్డి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిది శ్రీకాంత్ గుప్తా (అక్టోబర్ 13)**
కందుకూరు మండలంలో ట్రాఫిక్ చలాన్ల పేరుతో సామాన్య ప్రజలు, రైతులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని బీఆర్ఎస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ కార్యదర్శి సామ మహేందర్ రెడ్డి కోరారు. ఈ మేరకు మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు.
ఈ సందర్భంగా సామ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు వ్యవసాయ అవసరాల కోసం యూరియా బస్తాలను తీసుకెళ్తున్న సమయంలో, తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలకు తీసుకెళ్లి తిరిగి తీసుకొచ్చే క్రమంలో వాహనాల ఫొటోలు తీసి ట్రాఫిక్ చలాన్లు విధిస్తున్నారనే ఫిర్యాదులు ప్రజల నుంచి వస్తున్నాయని తెలిపారు. దీంతో ఇప్పటికే పలు సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సామాన్య ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడుతోందని పేర్కొన్నారు.
ట్రాఫిక్ నిబంధనలు రహదారి భద్రతను



పెంపొందించేందుకు, ప్రమాదాలను నివారించేందుకు ఉపయోగపడాలని, వాటి అమలు సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న వాస్తవ సమస్యలను కూడా సంబంధిత అధికారులు పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా రైతుల వ్యవసాయ అవసరాలు, పాఠశాలలకు పిల్లలను తీసుకెళ్లే తల్లిదండ్రుల పరిస్థితులను మానవీయ కోణంలో పరిశీలించాలని సూచించారు.
ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు ముందస్తు అవగాహన కల్పించడంతోపాటు, నిబంధనల అమలులో పారదర్శకత పాటించాలని, అనవసర ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సామ మహేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కందుకూరు మండల ప్రజలు ఎదుర్కొంటున్న ఈ సమస్యపై ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి స్పందించి పరిష్కారానికి కృషి చేయాలని కోరినట్లు తెలిపారు

## నవరాత్రి వేడుకల్లో భక్తిపారవశ్యం.. సాయిసన్నిధిలో విశేష పూజలు





**•అన్నపూర్ణాదేవిగా అమ్మవారు.. 108 కలశాల నెయ్యితో సాయినాథునికి అభిషేకం**

**చింతపల్లి, అక్టోబర్ 13 (జనసముద్రం న్యూస్ ప్రతినిధి):**
చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ సాయిసన్నిధిలో నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు అమ్మవారిని అన్నపూర్ణాదేవి అవతారంలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ మంచికంటి ధనంజయ ఆధ్వర్యంలో జరిగిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఉదయం 10 గంటలకు కుంకుమార్చనతో పాటు లలితా సహస్రనామ పారాయణం నిర్వహించారు. అనంతరం సాయినాథునికి మధ్యాహ్న హారతి సమర్పించి, 108 కలశాల నెయ్యితో విశేష అభిషేకం చేశారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ అభిషేక కార్యక్రమం ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పూజలు, మంత్రోచ్ఛారణలు, పారాయణాలతో ఆలయ ప్రాంగణమంతా భక్తిమయంగా మారింది.అనంతరం శ్రీమతి వావిలాల నాగరాణి భాగవతారణి శివలీలలపై హరికథాగానం చేశారు. శివుడి మహిమలు, దైవభక్తి గొప్పతనాన్ని వివరిస్తూ సాగిన హరికథ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఆధ్యాత్మిక అంశాలను వివరిస్తూ భక్తుల్లో భక్తిభావాన్ని పెంపొందించారు. అన్నపూర్ణాదేవి అలంకరణ, కుంకుమార్చన, లలితా సహస్రనామ పారాయణం, 108 కలశాల నెయ్యితో సాయినాథునికి విశేష అభిషేకం, హరికథాగానంతో శ్రీ సాయిసన్నిధిలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సందడి నెలకొంది. ఈ ప్రత్యేక పూజల్లో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు పొందారు.

## తండ్రి ఆస్తిలో వాటా అడిగితే బెదిరింపులా?



**•కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని బాధితుడి ఆవేదన**

**ఎల్కతుర్తి అక్టోబర్ 13(జనసముద్రం)**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం కోతులనడుమ గ్రామంలో పంచరాయి భూమికి సంబంధించి అన్నదమ్ముల మధ్య వివాదం నెలకొంది.తన తండ్రి ఎర్రోళ్ల దుర్గయ్యకు 1978లో కేటాయించిన 24 గుంటల భూమిలో తనకు రావాల్సిన వాటా ఇవ్వడం లేదని చిన్న కుమారుడు ఎర్రోళ్ల పోచయ్య ఆరోపించాడు.భూమిలో ప్లాట్లు ఏర్పాటు చేసి, ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారని, వాటా అడిగినందుకు తనను బెదిరిస్తున్నారని పోచయ్య పేర్కొన్నాడు. ఈ విషయంపై పలుమార్లు అధికారులకు, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా పరిష్కారం లభించలేదని ఆవేదన వ్యక్తం చేశాడు.భూమి కేటాయింపు పత్రాలు, రెవెన్యూ రికార్డులు, రిజిస్ట్రేషన్ వివరాలను పరిశీలించి



వాస్తవాలను నిర్ధారించాలని అధికారులను కోరాడు.భూమి హక్కులపై నెలకొన్న వివాదాన్ని సమగ్రంగా విచారించి, చట్టప్రకారం చర్యలు తీసుకుంటేనే బాధితుడి ఫిర్యాదుకు పరిష్కారం లభించే అవకాశం ఉంది.

## మాచర్ల మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థిగా..





**యెనుముల కేశవరెడ్డి సతీమణి సుష్మా రెడ్డికి అవకాశం ఇవ్వాలి**

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,**

**మాచర్ల, వెల్దుర్తి, అక్టోబర్ 13;**
మాచర్ల మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థిగా డైనమిక్ లీడర్ యెనుముల కేశవ రెడ్డి సతీమణి యెనుముల సుష్మారెడ్డి కి ఇవ్వాలని వారికి మద్దతు తెలుపుతూ మంగళవారం ఉదయం 11 గంటలకు వై కే ఆర్ ఆధ్వర్యంలో మాచర్ల నుండి వెల్దుర్తి వరకు నిర్వహించిన ర్యాలీలో పాల్గొని వెల్దుర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ని కలిసి మాట్లాడారు. మాచర్ల పట్టణంలో ప్రజాదరణ కలిగిన నాయకుడు, అందరికీ సుపరిచితుడు వైకేఆర్ అని, వారి సతీమణి సుష్మా రెడ్డి కి మాచర్ల మున్సిపల్ చైర్పర్సన్ అభ్యర్థిగా సీటు వచ్చే విధంగా సహాయ, సహకారాలు అందించాలని, వై కే ఆర్ తో కలిసి ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి కి విజ్ఞప్తి చేసిన టిడిపి సీనియర్ నాయకులు, దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ మరియు దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి, పొన్నాల ప్రవీణ్ కుమార్, ఎం నాగేశ్వరరావు, గురజాల అప్పారావు ఎమ్మెల్యే ని కలిసిన వారిలో ఉన్నారు.

# గుడుంబా గుప్పిట్లో మండలంలోని పల్లెలు...?

- బెల్ట్‌షాపుల ధరల భారంతో గుడుంబా వైపు సామాన్యుల మొగ్గు...?
- ఆదివాసీ గూడాల్లో తయారీ కేంద్రాలున్నాయంటూ ఆరోపణలు...?
- గుడుంబా విక్రయాలపై నిఘా పెట్టాలి.. ఎక్సైజ్ శాఖకు గ్రామస్తుల విజ్ఞప్తి...!

**పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జన సముద్రం న్యూస్ , అక్టోబర్ 13.**

పినపాక మండల వ్యాప్తంగా గుడుంబా విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో గుడుంబా విక్రయాలు చిన్నపాటి కుటీర పరిశ్రమల మాదిరిగా ఆదాయ వనరుగా మారుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమ మద్యం విక్రయాలపై సంబంధిత అధికారులు నిఘా పెంచాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**- ధరల భారం.. గుడుంబా వైపు అడుగులు...!**



మద్యం దుకాణాలు, బెల్ట్‌షాపుల్లో మద్యం ధరలు అధికంగా ఉండటంతో కొందరు సామాన్యులు తక్కువ ధరకు లభిస్తుందనే కారణంతో గుడుంబా వైపు మొగ్గు చూపుతున్నట్లు స్థానికులు అభిప్రాయపడుతున్నారు. సమయంతో పని లేకుండా గుడుంబా ప్యాకెట్లు అందుబాటులో ఉంటున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ పరిస్థితి కొనసాగితే ప్రజల ఆరోగ్యంతో పాటు కుటుంబాల ఆర్థిక పరిస్థితులపైనా ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**- ఆదివాసీ గూడాల్లో తయారీ కేంద్రాలున్నాయా...?**

మండలంలోని కొన్ని ఆదివాసీ గూడాల్లో గుడుంబా తయారీ కేంద్రాలు ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గుడుంబా తయారీ, నిల్వ, రవాణా ఈ వ్యవహారం ఏయే ప్రాంతాలకు విస్తరించింది? అనే అంశాలపై అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందని గ్రామస్తులు కోరుతున్నారు. అయితే ఈ ఆరోపణలపై అధికారిక నిర్ధారణ రావాల్సి ఉంది.

**- ఎక్సైజ్ శాఖ ఇప్పటికైనా మేల్కొనాలి...!**

గుడుంబా అక్రమ తయారీ, విక్రయాలను అరికట్టేందుకు ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. అనుమానిత ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టి, చట్టవిరుద్ధ కార్యకలాపాలు గుర్తిస్తే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కేవలం అప్పుడప్పుడు తనిఖీలు నిర్వహించడమే కాకుండా, అక్రమ విక్రయాలు పునరావృతం కాకుండా నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని సూచిస్తున్నారు. మండలంలో గుడుంబా విక్రయాలపై వస్తున్న ఆరోపణలపై ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి, విక్రయాలు జరిపే వారిపై చర్యలు తీసుకోవడం, గుడుంబా తయారీదారులను అరికట్టడం మొదలగు చర్యలను తక్షణమే చేపట్టి ప్రజల ఆరోగ్యాలను కాపాడటమే కాకుండా కుటుంబాల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరిచిన వారవుతారని మండల ప్రజలు ఎక్సైజ్ అధికారుల చర్యల కోసం ఎదురుచూస్తున్నారు.

# వేయి స్తంభాల ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం





- దేవాదాయ శాఖ కమిషనర్ ఎం. హనుమంతరావు
- రుద్రేశ్వరాలయంలో ఘన స్వాగతం.. రుద్రేశ్వరీ దేవికి ప్రత్యేక పూజలు

**హనుమకొండ అక్టోబర్13 (జనసముద్రం)**

చారిత్రక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తామని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్, ఇన్‌చార్జి ప్రిన్సిపల్ సెక్రటరీ, గోదావరి పుష్కరాల ప్రత్యేక అధికారి ఎం. హనుమంతరావు తెలిపారు. మంగళవారం సాయంత్రం ఆయన తన సతీమణితో కలిసి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కోలాట నృత్యాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ఘన స్వాగతం పలికారు. అనంతరం రుద్రేశ్వరీ దేవిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నాట్యమండపంలో తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు. గత 50 ఏళ్లుగా ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్న తీరును వివరించగా, ఆలయ ప్రాంగణంలోని విద్యుత్ అలంకరణను ఆయన అభినందించారు. ఆలయ అభివృద్ధికి జిల్లా కలెక్టర్‌తో సంప్రదింపులు జరుపుతామని, పురావస్తు శాఖ అధికారుల సహకారంతో అవసరమైన ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఆలయంలో గ్రానైట్ పనులతో పాటు ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ వేయి స్తంభాల ఆలయ ప్రధాన అర్చకులు, ఉద్యోగుల సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ధూపదీప నైవేద్య అర్చకుల సమస్యలను కూడా ప్రస్తావించారు. అందరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హనుమంతరావు పేర్కొన్నారు. వెయ్యేళ్ల చరిత్ర కలిగిన ఇలాంటి ప్రాచీన కట్టడాలు తెలంగాణలో ఉండటం గర్వకారణమని ఆయన అన్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి డి. అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మాగాంధీ జాతీయ శాంతి అవార్డు--2026 అందుకున్న డాక్టర్ కుక్కమూడి ప్రసాద్

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, దుర్గి మండలం, అక్టోబర్ 13;**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలం ముటుకూరు గ్రామానికి చెందిన దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు మరియు పిసిఆర్,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్, పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ అలియాస్ (ప్రసాదరావు)కు మహాత్మా గాంధీ జాతీయ పీస్ అవార్డు (మహాత్మా గాంధీ జాతీయ శాంతి అవార్డు)–2006 వచ్చిందని ఆయన పత్రికా విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం మార్కాపురం జిల్లా ప్రెస్ క్లబ్ నందు గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు
మహాత్మా గాంధీ జాతీయ పీస్ రావడం జరిగిందని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి తెలంగాణా హైకోర్ట్ సీనియర్ సూపరింటెండెంట్ విశ్వ సాహిత్య వేదిక తెలంగాణ మహిళా ఛైర్ పర్సన్ పివిపి అంజనీ కుమారి మరియు గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ ఫౌండర్ గొట్టెముక్కల చెన్నకేశవులు చేతుల మీదుగా



ఈ అవార్డు అందుకోవటం జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకు తలపాగ, టోపీ పెట్టి శాలువాలతో ఘనంగా సత్కరించి అవార్డు తో పాటు సర్టిఫికెట్, మెమొంటో వారు అందజేశారని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.. గత 20 సంవత్సరముల నుండి సామాజిక కార్యకర్తగా, సంఘసంస్కర్తగా,దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా, ప్రస్తుతం పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గా సమాజంలో అట్టడుగు వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేద ప్రజలకు, అనాధలకు స్వచ్ఛందంగా అందిస్తున్న నా సేవలను గుర్తించి
నా సేవలకు గాను నాకు ఈ అవార్డు అందజేసినందుకు పివిపి అంజనీ కుమారి, గొట్టిముక్కల చెన్నకేశవులకు ప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు. మహాత్మా గాంధీ జాతీయ పీస్ అవార్డు రావడం సంతోషంగా ఉందని, సమాజంలో మరింతగా సేవలు అందించటానికి నాలో ఉత్సాహాన్ని కలిగించిందని ప్రసాద్ అన్నారు. ఈ అవార్డు రావడానికి సహకరించిన మిత్రులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. డాక్టర్ ప్రసాద్ కు అవార్డు రావడం పట్ల దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి, శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు గురజాల అప్పారావు, బీసీ నవ చైతన్య వేదిక పల్నాడు జిల్లా అధ్యక్షుడు బొడ్డుపల్లి ఈశ్వరయ్య, సీనియర్ దళిత నాయకులు కడియం అన్నారావు, ఆరుమళ్ళ ఇశ్రాయేలు, ఎం సిపిఐ యు నాయకులు ఎం. నాగేశ్వరావు, కుక్కమూడి మరియదాసు, షేక్ జహీరాభి, కడియం శారమ్మ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# తాసిల్దార్ ఆఫీస్ లో ముందుకు సాగని బాధితుల అర్జీలు

**జనసముద్రం న్యూస్ 13/10/2026**

సత్యసాయి జిల్లా, అమడగూరు మండలంలోని రెవెన్యూ కార్యాలయాల్లో పనులు సక్రమంగా జరగకపోవడం ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తోంది. అయితే, ఈ సమస్యలను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లే నాయకుడు కనిపించడం లేదు.
నాయకుల పనులు మాత్రం జరుగుతున్నాయి. కానీ, పార్టీకి కూడా ఓటర్లు, వారి మద్దతు అవసరం అనే విషయాన్ని మర్చిపోకూడదు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా పట్టించుకోవాలి.
ముఖ్యంగా, అమడగూరు మండలంలోని చినగానిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో గత 8 నెలలుగా అంగన్‌వాడీ కేంద్రాలు తెరవడం లేదు. కనీసం గుడ్లు పంపిణీ కూడా జరగలేదు.
పార్టీకి ఎలాంటి నష్టం జరగకూడదనే ఉద్దేశంతోనే నేను ఈ విషయాలను మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజల్లో పార్టీ పట్ల వ్యతిరేకత పెరిగి, పార్టీకి చెడ్డపేరు రాకూడదన్నదే నా ఉద్దేశం.
నా ఉద్దేశం పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీయడం కాదు. గ్రామీణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత నాయకులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటికి తగిన పరిష్కారం లభించేలా చూడాలన్నదే నా ప్రధాన ఉద్దేశం.

# రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో గురుకుల విద్యార్థినుల ప్రతిభ

**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13**

ఈ నెల 9 నుంచి 12 వరకు ఏలూరు జిల్లా పెదవేగి గురుకుల పాఠశాలలో రాష్ట్ర స్థాయిలో జరిగిన ఎస్జీటీ అండర్–14,అండర్17 రెజ్లింగ్ పోటీల్లో విజయపురిసౌత్ లోని అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ఆర్. అంజలి బాయి,కె. శ్రీకళ సిల్వర్ మెడల్ సాధించగా, ఏ. రాణిదీవెన గోల్డ్ మెడల్ సాధించి ఈ నెల 30 న ఢిల్లీ లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్ 19 రగ్బీ పోటీల్లో సిహెచ్ అఖిల రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానాన్ని



సాధించింది. అండర్ 19 సాఫ్ట్ బాల్ పోటీల్లో పాఠశాల విద్యార్థినులు రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించారు. అండర్ 17 రెజ్లింగ్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో బి. ఆలేఖ్య సిల్వర్ మెడల్ సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను పాఠశాల ప్రిన్సిపాల్ వాణి రాణి,పిడీ మెహబూబ్ బి అభినందించారు.

# తీదేడు గ్రామ అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ

- ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం: సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి

**చింతపల్లి, అక్టోబర్ 13 (జనసముద్రం న్యూస్ ప్రతినిధి):**

చింతపల్లి మండలంలోనితీదేడు గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతామని గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆమె అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో గ్రామానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించి, ప్రజల అవసరాలు, సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరచడంతో పాటు తాగునీటి సరఫరా, వీధి దీపాలు, అంతర్గత రహదారుల వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని





చెప్పారు. గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా గ్రామంలో అభివృద్ధి పనులను దశలవారీగా చేపట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటామని స్వప్న శేఖర్ రెడ్డి అన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో ప్రజల సూచనలు, అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి ఒక్కరి బాధ్యత కాదని, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు సమష్టిగా కృషి చేసినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో తీదేడును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్, ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్, మాజీ ఉప సర్పంచ్‌లు ఉలుపాల శేఖర్ రెడ్డి, ధరణిపతి రమణారావు, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, క్షేత్ర సహాయకులు, పంచాయతీ సిబ్బంది, గ్రామపెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వరల్డ్ టాప్ టెన్ లో లీస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ మూవీ నిలవటం పట్ల..

- హర్షం వ్యక్తం చేసిన నవులూరి శివారెడ్డి

**జనసముద్రంన్యూస్, అక్టోబర్ 13;**

ఇటీవల అమరావతి పార్టీ వ్యవస్థాపకులు దేగల బాబు (జబర్దస్త్ బాబు) డైరెక్షన్ లో విడుదలైన లీస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ మూవీ వరల్డ్ టాప్ టెన్ లో ఉండటం పట్ల అమరావతి పార్టీ ఏపీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రేక్షకులకు మంచి చిత్రాన్ని అందించిన దేగల బాబు కు, మూవీ సిబ్బంది కి కంగ్రాట్స్ తెలియజేశారు.



నవులూరి శివారెడ్డి,
అమరావతి పార్టీ ఏపీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి.

# విద్యుత్ వీధి దీపాలు మాయం - పట్టించుకోని అధికారులు

- ఒంటరి మహిళ ల ఇంటి వద్ద విద్యుత్ వీధి దీపాలు తొలగించి సమీపంలో బస్సు రోడ్డులో అమర్చారు
- పలుదపాలుగా గ్రామ పంచాయితీ అధికారికి తెలియజేస్తున్న ప్రయోజనం లేకపోయే

**ఓబులవారిపల్లి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 13( ఇంచార్జ్ పాణ్యం లోకేష్ బాబు)**

భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లె మండలం పెద్ద ఓరం పాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె రజకుల వీధి లో బల్లాపురం. రామలక్ష్మమ్మ లి, లిరమ్మ, ఒంటరి మహిళలు గ్రామములోని ప్రధాన రహదారి నుండి పాపిరెడ్డి పల్లె కు మొదటగా వచ్చే



వీధి మారమ్మ దేవాలయం సమీపాన వైయస్సార్ విగ్రహం ఎదురుగా ఉన్న వీధి లో చివరన ఒంటరి మహిళలు నివాస గృహాలు వీధిలో ఉన్న విద్యుత్తు వీధి దీపాల వెలుతురు కరువాయే ఒంటరి మహిళల ఇల్లు చివరన ఉన్నందున పంట పొలాల నుండి పాములు వీధిలోకి వస్తున్నాయి విద్యుత్తు వీధి దీపాలు లేక పాముకాటుకు గురి అయ్ చాకచక్యంగా తప్పించుకున్నారు ఆ పేద కుటుంబాలు కేవలం వీధి విద్యుత్ దీపాలతో జీవనం కొనసాగిస్తూ ఉండేవారు కొన్నిచోట్ల వీధులలో వీధిలైట్లు వెలగనందున పేదలు నివాస ఉంటున్న వీధి లో నుండి విద్యుత్ దీపాలు తొలగించి ప్రధాన వీధులలో అమర్చారు నివాసాలు



ఉంటున్న వీధులలో విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో ఒంటరి మహిళలు ఉంటున్న నివాసాల ముందర విద్యుత్తు దీపాలను తొలగించి ప్రభుత్వ పాఠశాల సమీపంలో ప్రధాన దారిలో అమర్చడం ఒంటరి మహిళల నివాసాల ముందర విద్యుత్ దీపాలు మాయం అయిపోయే ఆ దారిలో పోయే ప్రతి ఒక్కరిని మా నివాసాల ముందర విద్యుత్ వీధి దీపాలు వెలిగించే సాయం చేయండి మహాప్రభు అంటూ వేడుకుంటున్న ఒంటరి మహిళలు

# కొవ్వలి నివాసంలో కేంద్ర మంత్రులు,ఎమ్మెల్యే, కలెక్టర్ బేటి



**తాజా రాజకీయాలు, నియోజకవర్గ అభివృద్ధిపై కీలక చర్చ**

**నరసాపురం అక్టోబర్ 13 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

నరసాపురం కొవ్వలి నాయుడ స్వగృహంలో కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, టీడీపీ ఇన్‌ఛార్జ్ పొత్తూరి రామరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఆర్డీవో దాసి రాజు కి పుష్పగుచ్ఛాలు, శాలువాలతో ఘన స్వాగతం పలికిన టీడీపీ రాష్ట్ర సీనియర్ నాయకులు, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు నియోజకవర్గ అభివృద్ధి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై సుధీర్ఘంగా చర్చించారు. అనంతరం కొవ్వలి నాయుడు నివాసంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ విందులో పాల్గొన్నారు.

# నిరుద్యోగ సమస్యపై "సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రత్యేక దృష్టి.."

**జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.**





ఉద్యోగ అవకాశాల కల్పనే లక్ష్యంగా ప్రత్యేక "జాబ్ డ్రైవ్‌లు..వివిధ కంపెనీలతో సమన్వయం ద్వారా గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలను చేరువ చేస్తున్న "సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 25వ జాబ్ డ్రైవ్ విజయవంతం..600 మందికి పైగా నిరుద్యోగ యువత హాజరు..347 మందికి ఇంటర్వ్యూ ప్రక్రియ పూర్తి..గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ సమస్యను గుర్తించి, యువతీ యువకులకు, మహిళలకు వారి విద్యార్హతలకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో..ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.ప్రత్యేక చొరవతో కృషి చేస్తున్నారు..వివిధ కంపెనీలను సంప్రదించడం, ఉద్యోగ ఖాళీలను గుర్తించడం, గ్రామీణ ప్రాంతాల నిరుద్యోగ యువతకు ఆ అవకాశాలను చేరువ చేయడం ద్వారా వారి భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారు..ఈ క్రమంలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ డ్రైవ్‌లు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఉపయోగపడుతున్నాయి..మంగళవారంఆమనగల్‌లోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో నిర్వహించిన సుంకిరెడ్డి 25వ జాబ్ డ్రైవ్‌కు నిరుద్యోగ యువతీ యువకులు, మహిళల నుంచి విశేష స్పందన లభించింది.. గ్రామీణ యువతకు ఉపాధి కల్పించడంలో సుంకిరెడ్డి కృషి అభినందనీయం..ఈ సందర్భంగా

**జాబ్ డ్రైవ్‌లో పాల్గొన్న వివిధ కంపెనీల ప్రతినిధులు మాట్లాడుతూ..**

కల్వకుర్తి నియోజకవర్గంలోని గ్రామీణ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు..వివిధ కంపెనీలను సంప్రదిస్తూ ఉద్యోగ అవకాశాలను గుర్తించి, వాటిని గ్రామీణ యువతకు చేరువ చేయడం ద్వారా నిరుద్యోగులకు మంచి వేదిక కల్పిస్తున్నారని తెలిపారు.. జాబ్ డ్రైవ్‌లను కేవలం కార్యక్రమాలకే పరిమితం చేయకుండా, నిరుద్యోగ యువతకు నిజమైన ఉపాధి అవకాశాలు అందించే వేదికలుగా తీర్చిదిద్దేందుకు ఆయన కృషి చేస్తున్నారని కొనియాడారు.. కంపెనీలతో సమన్వయం చేసుకుంటూ, అభ్యర్థుల విద్యార్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలను పరిచయం చేయడం ద్వారా యువత భవిష్యత్తుకు భరోసా కల్పిస్తున్నారని పేర్కొన్నారు..ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ..మా ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాల కల్పనలో నేను చేస్తున్న ప్రయత్నానికి తమ వంతు తోడ్పాటును అందిస్తూ సహకరిస్తున్న వివిధ రకాల కంపెనీల ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియాజేస్తూ..నిరుద్యోగ యువతకుఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు, మహిళలు ఉద్యోగాలు పొందుతూ ఆర్థికంగా స్వావలంబన సాధించేలా ప్రోత్సహించడం మా ఐక్యత ఫౌండేషన్ ప్రధాన లక్ష్యాల్లో ఒకటి..మహిళలు ఉపాధి పొందడం ద్వారా కుటుంబ ఆదాయానికి తోడ్పడటంతో పాటు, ఆత్మవిశ్వాసంతో తమ కాళ్లపై తాము నిలబడేందుకు అవకాశం లభిస్తుంది, యువతీ యువకులు, మహిళలకు వారి అర్హతలు, నైపుణ్యాలకు తగిన ఉద్యోగ అవకాశాలను పరిచయం చేయడం ద్వారా కుటుంబాల ఆర్థిక పరిస్థితి మెరుగుపర్చేందుకు కృషి చేస్తున్నామని గ్రామీణ ప్రాంతాల్లోఎంతోమంది యువత ప్రతిభ, అర్హతలు ఉన్నప్పటికీ సరైన ఉద్యోగ అవకాశాలు అందక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు..అలాంటి యువతకు కంపెనీల ద్వారా ఉపాధి అవకాశాలను చేరువ చేసి, వారి జీవితాల్లో మార్పు తీసుకురావాలన్నదే తన లక్ష్యమని తెలిపారు.. "ఒక యువకుడికి ఉద్యోగం లభిస్తే అది అతని జీవితాన్నే కాకుండా, అతని కుటుంబ భవిష్యత్తును కూడా మార్చగలదు.. గ్రామీణ యువతలో ప్రతిభకు కొరత లేదు.. వారికి సరైన అవకాశాలు, మార్గదర్శకత్వం అందితే తమ భవిష్యత్తును తామే నిర్మించుకోగలరు.. అందుకే కంపెనీలతో సమన్వయం చేసుకుంటూ, ఉద్యోగ అవకాశాలను యువతకు చేరువ చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నాం" అని పేర్కొన్నారు.. నిరుద్యోగ యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించేలా జాబ్ డ్రైవ్‌లను కొనసాగిస్తామని తెలిపారు.. మహిళలు ఉద్యోగాలు పొందుతూ ఆర్థికంగా ఎదిగి, తమ కుటుంబాలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు..25వ జాబ్ డ్రైవ్‌లో 600 మందికి పైగా యువత హాజరు అవ్వగా,347 మంది ఇంటర్వ్యూ ప్రక్రియను పూర్తి అయ్యిందని,ఈ జాబ్ డ్రైవ్ కార్యక్రమాల ద్వారా గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలను చేరువ చేయడానికి నిరంతరం కృషి చేస్తామని,నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేలా ప్రోత్సహిస్తూ, ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించే దిశగా మా ప్రయత్నం కొనసాగిస్తాం అని ఈ సందర్భంగా పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో..ఈరోజు చీఫ్ గెస్ట్ ప్రముఖ కంపెనీ హేచ్ ఆర్.హెడ్ నిక్ గారితో పాటు కంపెనీ మేనేజర్ వీర గారు, హేచ్ఆర్ మహేష్, సోర్సింగ్ పాట్నర్ ఎల్ ఎన్. కౌశిక్, వివిధ కంపెనీల ప్రతినిధులుజగన్, లక్ష్మణ్, పావని, శిరీష,నితీష్ గార్లతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, చంద్ర శేఖర్, కొండల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు..

# పేదల భూములు లాక్కోవద్దు..

# పెట్రోల్ బంక్ నిర్మించవద్దు

**260 పేద కుటుంబాల జీవనాధారాన్ని కాపాడాలి:కామేరా లక్ష్మణ్**

**ఎల్కతుర్తి, అక్టోబర్ 13 (జనసముద్రం)**




హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 439లో ఉన్న పంచరాయి భూమిని నిరుపేదలకే కేటాయించాలని భూమి సంరక్షణ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ భూమిలో కేంద్ర ప్రభుత్వ పెట్రోల్ బంక్ నిర్మాణానికి కేటాయింపులు చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ మంగళవారం దండేపల్లి హైస్కూల్ ఆవరణలో నిరసన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు కామేరా లక్ష్మణ్ మాట్లాడుతూ, పంచరాయి భూమిని సాగు చేసుకుంటూ సుమారు 260 పేద కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నాయని తెలిపారు. ఈ భూమిని కోల్పోతే ఆయా కుటుంబాల జీవనాధారం దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు భూమి కేటాయింపు అంశాన్ని పునఃపరిశీలించి, పేద కుటుంబాల ప్రయోజనాలను కాపాడాలని కోరారు.పంచరాయి భూమిని నిరుపేదలకే కేటాయించి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ నిరసనలో సంఘం ఉపాధ్యక్షురాలు జూపాక రాజేశ్వరి, ప్రధాన కార్యదర్శి గడ్డం సంధ్య, గడ్డం పూలమ్మ, గడ్డం సులోచన, కమిటీ సభ్యులు అక్కు సాంబయ్య, గుంటి నారాయణ, జాజల రాములు పాల్గొన్నారు. వీరికి మద్దతుగా రేణుకుంట్ల సాంబయ్య, పింగిలి సదానందం, రాధమ్మ, సమ్మయ్య తదితరులు నిరసనలో పాల్గొన్నారు.

# చిన్నారి మొదటి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

**జన సముద్రం న్యూస్ । నల్లగొండ ॥ నాంపల్లి । అక్టోబర్ 13**




నాంపల్లి: నాంపల్లి పట్టణంలోని నక్క సునంద ఫంక్షన్ హాల్‌లో పూల గణేష్--మహేశ్వరి దంపతుల కుమార్తె మొదటి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారిని నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య ఆశీర్వదించి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.ఈ వేడుకల్లో నాంపల్లి టౌన్ ఉప సర్పంచ్ పానుగంటి నిర్మల వెంకటయ్య గౌడ్ మాజీ వార్డు సభ్యుడు పూల చిన్న వెంకటయ్య మాల్ మార్కెట్ డైరెక్టర్ పూల యాదగిరి కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ కామిశెట్టి యాదయ్య (చత్రపతి) పూల వేలాద్రి పూల ఆనందు పూల నాగరాజు తదితరులు పాల్గొని చిన్నారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య పుట్టినరోజు వేడుకలు జరిగాయి.

# వేయి స్తంభాల ఆలయంలో గాయత్రీ దేవిగా రుద్రేశ్వరీ అమ్మవారు

**సింహవాహనంపై అమ్మవారి పల్లకీ సేవ భక్తిశ్రద్ధలతో మహా చండీయాగం**

**ఎల్కతుర్తి, అక్టోబర్ 13 (జనసముద్రం)**



వరంగల్‌లోని చారిత్రక శ్రీ రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మూడో రోజు రుద్రేశ్వరీ అమ్మవారిని గాయత్రీ దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.చతుస్నానార్చన, చంద్రఘంటా దుర్గార్చనతో పాటు షోడశోపచార పూజలు శాస్త్రోక్తంగా జరిపారు.వేదమాతగా ప్రసిద్ధి చెందిన గాయత్రీ దేవిని వివిధ వర్ణాల పుష్పాలతో అర్చించారు.గాయత్రీ మంత్ర పారాయణంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. గాయత్రీ ఉపాసనతో బుద్ధి తేజోవంతమవుతుందని, అమ్మవారిని ధ్యానించడం ద్వారా దైవానుగ్రహం లభిస్తుందని అర్చకులు వివరించారు. అమ్మవారికి అల్లం గారెలు, ఐదు రకాల పిండి వంటలను నైవేద్యంగా సమర్పించారు.అనంతరం మంగళవాయిద్యాలు, ముత్తైదువుల మంగళహారతుల నడుమ రుద్రేశ్వరీ అమ్మవారిని సింహవాహనంపై ఊరేగించారు. భక్తులు 'రుద్రేశ్వరీ దేవికి జై' అంటూ భక్తిపారవశ్యంతో పాల్గొన్నారు. పల్లకీ సేవలో నీలం సుహాస్, మాడిశెట్టి సతీష్, నల్లెల లక్ష్మణ్, కోన శ్రీకర్, పల్లం రమేష్, గుజ్జా సంపత్ రావు--సౌమ్య దంపతులు, మంద రాకేష్ తదితరులు పాల్గొని సేవలందించారు.లోక కల్యాణార్థం మహా చండీయాగం ప్రజలను కరువు కాటకాల నుంచి కాపాడి, లోకకల్యాణం చేకూరాలని సంకల్పంతో ఆలయంలో గణపతి, నవగ్రహ, రుద్ర హోమాలను వైదికోక్తంగా నిర్వహించారు. దేవి ఉపాసకులు భరత్ శర్మ ఆధ్వర్యంలో దక్షిణాచార శాక్తాద్వైత సంప్రదాయంలో 18 అధ్యాయాలతో సప్తశతీ పారాయణం చేస్తూ మహా చండీయాగం నిర్వహించారు.వేలాది మంది భక్తులకు అన్నదానం

ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దాతృత్వంతో ఆలయ ప్రాంగణంలో వేలాది మంది భక్తులకు నిత్యాన్నదానం ఏర్పాటు చేశారు.సాయంత్రం తాడూరి రేణుక శిష్యబృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యం భక్తులను అలరించింది. ఆలయ ఈవో డి. అనిల్ కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించగా, ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ వైదిక కార్యక్రమాలను నిర్వహించారు.

# గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష కమిటీల నియామకం

**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 14**
**సూర్యాపేట జిల్లా హుజూర్నగర్**
**నియోజకవర్గం రిపోర్టర్ అల్వాల రవి.**



గౌరవనీయులైన హుజూర్నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ చక్కెర వీరారెడ్డి గారికి నమస్కరించి గారికి వ్రాయునది ఏమనగా సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ మండలం గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆమోదం మేరకు కింద చూపిన వారిని సూచించడమైనది గ్రామ శాఖ అధ్యక్షులు యర గాని గురవయ్య ఉపాధ్యక్షులు గువ్వల నరేష్ ప్రధాన కార్యదర్శి మద్దూల చంద్రశేఖర్ కోశాధికారి కుక్కడపు చిన్న వీరయ్య కార్యదర్శి బత్తిని శివాజీ కార్యదర్శిలు మెరిగ కృష్ణ కందుకూరి నరసింహ ప్రచార కార్యదర్శి ఎరగని వీరస్వామి తండ్రి వెంకన్న గౌరవ అధ్యక్షులు బెల్లంకొండ మట్టపల్లి.

మాచవరం గ్రామ శాఖ అధ్యక్షులు రాగం నాగయ్య ఉపాధ్యక్షులు బత్తిని చిన్న గోపయ్య ప్రధాన కార్యదర్శి ప్రార్థన బోయిన వీరయ్య కోశాధికారి కొండయ్య కార్యదర్శి గూడపు సాంబయ్య సాంబం మట్టపల్లి రాజుల గోపయ్య ప్రచార కార్యదర్శి ప్రచార కార్యదర్శి మేకపోతుల నరసింహారావు గౌరవ అధ్యక్షులు గడ్డం సత్యం. మా గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పైన చూపిన వారిని ఏకగ్రీవంగా ఎన్నుకోనటకు తీర్మానించడం జరిగింది కావున తమరు మా పైన చూపిన వారిని నియామకం రావించినచో కాంగ్రెస్ పార్టీని మరియు కాంగ్రెస్ పార్టీ వివిధ కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలను మరింత శక్తివంతంగా మేము మా పూర్తి సమయాన్ని శక్తి సామర్థ్యాలను ఎల్లవేళలా వినియోగిస్తారని కాంగ్రెస్ పార్టీ పట్ల పూర్తి విశ్వాసాన్ని కనుబరుస్తామని తెలుపుచున్నాము. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సి శీలం ఆదెమ్మ చెమట సైదులు ఎరగాని వెంకటేశ్వర్లు ఎరగని సైదులు గువ్వల ఆంజనేయులు మండవ ఉపేందర్ గడ్డం సత్యం నందిగామ రాములు గూడెపు రాములు చిమట సైదులు గురవయ్య నరసయ్య నరసింహ వీరస్వామి పాండు శోభన్ బాబు నవీన్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# సాయిరెడ్డిగూడలో వరి పంటకు ట్యాంకర్లతో నీటి సరఫరా!

**కరెంట్ కోతలతో రైతులకు కష్టాలు.. రోజుకు రూ.1,800 నీళ్లకే ఖర్చు**

**విద్యుత్ సరఫరా అంతరాయాలను నివారించి, రైతులను ఆదుకోవాలని రావుల కృష్ణ విజ్ఞప్తి**

**కందుకూరు న్యూస్ (అక్టోబర్ 13)జనసముద్రం**



రైతన్నకు సాగు కష్టాలు తప్పడం లేదు. ఒకవైపు విద్యుత్ కోతలు.. మరోవైపు పంటను కాపాడుకునేందుకు నీటి కోసం అదనపు ఖర్చులు.. దీంతో సాయిరెడ్డిగూడ గ్రామంలో వరి సాగు చేస్తున్న రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రావుల కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. పొలాల్లో వరి పంట ఎండిపోకుండా కాపాడుకునేందుకు ట్యాంకర్ల ద్వారా నీటిని తెప్పించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.



**రోజుకు మూడు ట్యాంకర్లు.. రూ.1,800 ఖర్చు**

వరి పంటకు అవసరమైన నీటిని అందించేందుకు రోజుకు మూడు ట్యాంకర్ల నీటిని వినియోగించాల్సి వస్తోందని, ఇందుకోసం ఒక్కరోజుకే సుమారు రూ.1,800 ఖర్చవుతోందని రావుల కృష్ణ పేర్కొన్నారు. సాగు ఖర్చులు ఇప్పటికే పెరిగిన నేపథ్యంలో నీటి కోసం అదనపు భారం పడటం రైతులకు ఆర్థికంగా ఇబ్బందికరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంటను కాపాడుకోవాలనే ఉద్దేశంతో తప్పనిసరి పరిస్థితుల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసుకుంటున్నట్లు తెలిపారు.

**విద్యుత్ కోతలను నివారించాలి:**

వ్యవసాయానికి విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడితే పంటలకు సకాలంలో నీరు అందించడం కష్టమవుతుందని రావుల కృష్ణ పేర్కొన్నారు. విద్యుత్ కోతల కారణంగా రైతులు ప్రత్యామ్నాయ మార్గాల్లో నీటిని సమకూర్చుకోవాల్సి వస్తోందని, దీనివల్ల సాగు వ్యయం మరింత పెరుగుతోందని తెలిపారు. వ్యవసాయ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

అధికారులు స్పందించాలి

సాయిరెడ్డిగూడ గ్రామంలో వ్యవసాయానికి సంబంధించిన విద్యుత్ సరఫరా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని రావుల కృష్ణ సంబంధిత అధికారులను కోరారు. రైతులు పంటలను కాపాడుకునేందుకు అదనపు ఖర్చులు భరించాల్సిన పరిస్థితి రాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.రైతుల సమస్యలను అధికారులు దృష్టిలో ఉంచుకుని, విద్యుత్ సరఫరా అంతరాయాలపై స్పందించి తగిన పరిష్కారం చూపుతారా? లేదా? అన్నది వేచి చూడాల్సి ఉంది.

# భక్తజనసంద్రం గా వాసవి దేవాలయం.







**ఆధ్యాత్మికత శోభతో విరుజల్లుతున్న అమ్మవారు.**

**జన సముద్రం న్యూస్ (కల్వకుర్తి అక్టోబర్ 13)**

దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నిర్వహిస్తున్న దసరా నవరాత్రి ఉత్సవాలు భక్తజన సంద్రంతో నిండిపోతున్నాయి. ఉదయం నుండే భక్తులు దేవాలయానికి పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలలో భాగస్వామ్యం అవుతున్నారు. మంగళవారం మూడవరోజు వాసవి మాత గాయత్రి దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా కుంకుమార్చనలు, గీత, హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించే ఆలయానికి విచ్చేసిన భక్తులకు తంబోలా గేమ్ నిర్వహించి బహుమతులను అందించారు. సాంప్రదాయ దుస్తులు ధరించి వచ్చే మహిళలకు లక్కీ డిప్ ద్వారా చీరను బహుమతిగా అందించారు. దాదాపు 3,000 మందికి అన్నదానం చేసినట్లు ఆలయ చైర్మన్ జూలూరు రమేష్ బాబు వెల్లడించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో దాండియా , నాగరాజు స్వామి ప్రవచనాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ వసతి ఏర్పాట్లు చేసినట్లు జూలూరు రమేష్ బాబు తెలిపారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కల్మిచర్ల గోపాల్ విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ కోశాధికారి గుబ్బ కిషన్, వాస మనీష్, బాదం రాఘవేందర్,పట్టణ సంఘం అధ్యక్షుడు వాస శేఖర్, చిగుళ్లపల్లి శ్రీధర్, గుగ్గిళ్ళ శంకర్, దాచేపల్లి మనోహర్, పోలా సురేందర్, మహిళా సంఘం అధ్యక్షురాలు గోవిందు మౌనిక, కల్మిచర్ల స్వాతి తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు మహిళలు ఆవోప, వాసవి క్లబ్ సభ్యులు ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ ఇంచార్జ్ గోపీనాథ్ చేతుల మీదుగా డబ్బులు పంపిణీ

జనసముద్రం న్యూస్14/10/2026



శ్రీ సత్య సాయి జిల్లా అమడుగూరు మండలం పూలుకుంటపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలో కాలనీ కుటుంబ సభ్యులు డప్పు కళాకారులుతిరుపతికి బయలుదేరి వెళ్లడం జరిగింది అక్కడ పుట్టపర్తి ఎస్సీ కార్పొరేషన్ డాక్టర్ గోపినాథ్ మాట్లాడుతూ మాదిగల ఐక్యతను అభ్యున్నతను గౌరవాన్ని పెంపొందించడంలో మాదిగల కోసం మన కుటుంబ సభ్యులకు నా వంతు సహాయం సహకారాలు అందించి కూటమి ప్రభుత్వంలో ఏవైతే మనకు అందాల్సినఫలాలు అందలేదు ఆ ఫలాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పథకాలలో ఉన్న నిధులను పెద్దలతో మాట్లాడి వారికి ఉన్నతమైన గౌరవ పదవిలో ఉన్న వ్యక్తులతో మాట్లాడి మన పిల్లల చదువుల కోసం కానీ విద్య ఉద్యోగాల కోసం గానీ ఆరోగ్యం విషయంలో కానీ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మనకు ఇస్తున్న సూపర్ ఫిక్స్ పథకాలు ఏవైతే పథకాలలో నిధులుఅర్హులైన మన మాదిగ సోదరులందరికీ మాదిగ కుటుంబ సభ్యులందరికీ వచ్చే విధంగా అక్కలకు అన్నలకు తమ్ముళ్లకు ప్రతి ఒక్క కుటుంబ మాదిగ జాతి బిడ్డలకు న్యాయం జరిగేలా పోరాడుదామని బాధితులకు న్యాయం చేసి మాదిగ బిడ్డల కోసం అహర్నిశలు కష్టపడదామని మాదిగలు రాజకీయంగా ఎదగాలని ఏదైనా సమస్య వస్తే మన మాదిగ జాతి బిడ్డలైన మేధావులు లీడర్లు ఏకమై మాదిగ జాతి కుటుంబ సభ్యులను కాపాడాలనిప్రభుత్వం లో ఉన్న ఎమ్మెల్యేలు కానీ ఎంపీలు కానీ మంత్రులు గాని వారి దగ్గరికి మన సమస్యలు తీసుకెళ్లి పరిష్కార మార్గం అయ్యేటట్టు చూడాలని మన మాదిగ జాతి బిడ్డలతో పెద్దలు నాతోటి కలుపుకొని మన జాతికి న్యాయం చేసే విధంగా పోరాడుతానని తెలియజేశారుఅందులో భాగంగా మన మాదిగ జాతి బిడ్డలలో మొదలైనది సంగీతం సాహిత్యంఅనే గల వాయిద్యం పుట్టినది మన మాదిగ జాతి ఇంటిలోనేనని ఎంతో ఉన్నతమైన కళాకారుల సంగీత విద్వాంసులు తయారయినారని వారి కోసం మన ఇంట్లోనే అలాంటి కలను సహోదరులతో పెద్దలతోనాయకత్వంలోఅన్న చేతులు మీదగా పూలకుంటపల్లి సభ్యులు 20 మందికి డప్పులు ఇవ్వడం చేయడం జరిగింది అక్కడ మెయిన్ ఉద్దేశం ఏంటంటే మన మాదిగ సభ్యులకు మనలోని ప్రతిబిను బయటకు తీసేందుకు అక్కడ మనకు ఒక సభ పెట్టి ఆ సభలో మనకు మాదిగలకు డప్పు కళాకారులు గుర్తింపు ఒక ఐడి కార్డులు సర్టిఫికెట్స్ అండ్ డబ్బులు మనకు ఇవ్వడం జరిగింది మనకు రాజకీయపార్టీలతో పని లేకుండా మన తరపున మన మాదిగ సభ్యులకు న్యాయం జరిగితే చాలు అంతేగాని పార్టీలు అనుకోకుండా మన తరపున మన మాదిగులకు న్యాయం జరిగేటట్టు చూడాలి అనేది నా ఉద్దేశం మన మాదిగను సహోదరులు లీడర్లు నాయకులు ఏ రంగంలో ఉన్న మన మాదిగ జాతిని అణచివేతకు గురి కాకుండా వివక్షతకు గురికాకుండా ఆత్మవిమానంతో పైకి తీసుకొస్తారని హక్కుల కోసం పోరాడాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని సత్యసాయి జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఇంచార్జ్ గోపీనాథ్ మాట్లాడారు ఇందుకు మన మాదిగలను పూలుకుంటపల్లి మాదిగలే మన మాదిగలుగౌరవ మర్యాదలతో పెద్దలతో మెలగాలని తెలియజేశారు మన మాదిగ సభ్యుడు ఆమడగూర్ మండలం పూలు కొండపల్లి గ్రామం కోలుకుంటపల్లి ఎస్సీ కాలనీ వాసి చావ లా అంజి వీరికి డబ్బులు ఇప్పించినందుకు నాకు చాలా సంతోషంగా ఉందని అంజి మాట్లాడారు

ఈకార్యక్రమంలో పాల్గొన్న ఎస్సీ కాలనీ వాసులుఅంజనప్ప, చిన్న కుల్లాయప్ప, చవల చలపతి చవళ దొడ్డప్ప, చవల సల్లప్ప,చారుపల్లి చిన్న దొడ్డెప్ప, పన్నా దొడ్డప్ప, సీసీ దొడ్డప్ప, చవళ కిష్టప్ప, పనసల అంజి, యనమల పారేసు, చింతపల్లి అంజి, గుడిసి వేమన్న,వర్లవేమన్న,యానాదిబాబన్న,చాపల కుల్లాయప్ప, యానాది ఓబుళప్ప, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## తాసిల్దార్ ఆఫీస్ లో ముందుకు సాగని బాధితుల అర్జీలు




జనసముద్రం న్యూస్ ,14/10/2026

సత్యసాయి జిల్లా, అమడగూరు మండలంలోని రెవెన్యూ కార్యాలయాల్లో పనులు సక్రమంగా జరగకపోవడం ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తోంది. అయితే, ఈ సమస్యలను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లే నాయకుడు కనిపించడం లేదు.

నాయకుల పనులు మాత్రం జరుగుతున్నాయి. కానీ, పార్టీకి కూడా ఓటర్లు, వారి మద్దతు అవసరం అనే విషయాన్ని మర్చిపోకూడదు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా పట్టించుకోవాలి.

ముఖ్యంగా, అమడగూరు మండలంలోని చినగానిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో గత 8 నెలలుగా అంగన్‌వాడీ కేంద్రాలు తెరవడం లేదు. కనీసం గుడ్లు పంపిణీ కూడా జరగలేదు.

పార్టీకి ఎలాంటి నష్టం జరగకూడదనే ఉద్దేశంతోనే నేను ఈ విషయాలను మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజల్లో పార్టీ పట్ల వ్యతిరేకత పెరిగి, పార్టీకి చెడ్డపేరు రాకూడదన్నదే నా ఉద్దేశం.

నా ఉద్దేశం పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీయడం కాదు. గ్రామీణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత నాయకులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటికి తగిన పరిష్కారం లభించేలా చూడాలన్నదే నా ప్రధాన ఉద్దేశం.

## ఎన్నికల కమిషన్ ను కలిసిన డేగల సైదరాజు

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 13;

అమరావతి పార్టీ గౌరవాధ్యక్షులు డేగల సైదరాజు మంగళవారం విజయవాడ లోని ఎన్నికల కమిషన్ ను కలవటం జరిగింది.

**అనంతరం మీడియాతో మాట్లాడుతూ..**

అమరావతి పార్టీ గురించి, రాబోయే స్థానిక ఎన్నికల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి చర్చించినట్లు సమాచారం.



మీడియాతో మాట్లాడుతున్న డేగల సైదరాజు.



ఏరువ రాణి,
అమరావతి పార్టీ ఏపీ మహిళా సెక్రటరీ

## అమరావతి పార్టీ ఏపీ రాష్ట్ర మహిళా సెక్రటరీ గా ఏరువ రాణి నియామకం

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 13;

ఏపీ రాష్ట్ర అమరావతి పార్టీ మహిళా సెక్రటరీ గా ఏరువ రాణి ని నియమిస్తూ పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా ఆమె అమరావతి పార్టీ అధిష్టాన పెద్దలకు, అమరావతి పార్టీ ఏపీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## బుచ్చి మున్సిపల్ వైసిపి చైర్పర్సన్ అభ్యర్థిగా షేక్ షకీల బేగం అభ్యర్థిని ప్రకటించిన నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి.

నెల్లూరు, అక్టోబర్ 13, జనసముద్రం జిల్లా ప్రతినిధి.



బుచ్చిరెడ్డిపాలెం చైర్ పర్సన్ అభ్యర్థిని వైసిపి మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ప్రకటించారు. తాజాగా వెలువడిన రిజర్వేషన్ల ప్రకారంగా బుచ్చిరెడ్డిపాలెం కి జనరల్ ఉమెన్ కేటాయించారు. దీంతో గతంలో జనరల్ వస్తుందని నేపథ్యంలో కడివేటి శ్రీనివాసులు రెడ్డిని బుచ్చి చైర్ పర్సన్ వైసీపీ అభ్యర్థిగా ప్రకటించారు. అయితే సమీకరణాలు మారడంతో షకీలా బేగం చైర్పర్సన్ అభ్యర్థిగా తెరపైకి వచ్చారు.ముస్లిం మైనారిటీ ఓట్లు అత్యధికంగా ఉండడం బీసీ ఓట్లు సైతం ఈక్వల్ గా ఉండడంతో బుచ్చిలో చైర్ పర్సన్ అభ్యర్థి పోటీ ఆసక్తికరంగా మారనుంది. వైసిపి ముస్లిం మైనారిటీ కి పెద్దపీట వేస్తుందని చెత్త రాజకీయాలు చేసే వారిని అమ్ముడు పోయే వారిని పార్టీలో ఉంచమని నల్లపురెడ్డి ఈ సందర్భంగా గతంలో జగన్మోహన్ రెడ్డి బొమ్మ పెట్టుకుని పార్టీలో గెలిచిన వారిపై ఆరోపణలు చేశారు.నిజాయితీగా పార్టీని నమ్ముకుని కష్ట కాలంలో సైతం ఉన్న వారిని ఆదరించాలని అలాగే బుచ్చి అభివృద్ధికి షకీలా బేగంని గెలిపించాలని ఆయన అన్నారు.

## గ్రామీణాభివృద్ధికి రహదారుల నిర్మాణం అత్యంత కీలకం : ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్










**- ఆత్మకూరులో రూ.8.91 కోట్లతో అభివృద్ధి చేసిన నాలుగు లేన్ల బైపాస్ రహదారి ప్రారంభం**

**- వాయుపుత్ర మార్గ్‌గా నామకరణం,వర్చువల్‌గా ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి**

**- ఆత్మకూరు అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తాం,మంత్రి ఆనం విజ్ఞప్తులపై పవన్ సానుకూల స్పందన**

**- బైపాస్ రోడ్డు నిర్మాణంతో ఆత్మకూరు పట్టణ ప్రజల దశాబ్దాల కల సాకారమైంది : మంత్రి ఆనం**

నెల్లూరు, అక్టోబర్ 13: జన సముద్రం జిల్లా ప్రతినిధి

రహదారుల బలోపేతంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని, గ్రామీణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

ఆత్మకూరు ప్రజల చిరకాల స్వప్నమైన ఎన్‌హెచ్-67 నుంచి ఆత్మకూరు బైపాస్ వరకు రూ. 8.91 కోట్లతో అభివృద్ధి చేసిన నాలుగు లేన్ల రహదారిని మంగళవారం మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. మంగళవారం ఉదయం ఆత్మకూరు అభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఆత్మకూరు ప్రజల చిరకాల స్వప్నం సాకారం కావడం సంతోషంగా ఉందన్నారు. మొత్తం 2.2 కిలోమీటర్ల మేర రహదారిని నాలుగు లేన్లుగా అభివృద్ధి చేయడంతో పాటు, ఆధునిక హంగులతో తీర్చిదిద్దే పనులు చేపట్టినట్లు తెలిపారు.

పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ. 6.31 కోట్లతో రహదారి విస్తరణ పనులు చేపట్టామని, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ నిధులతో మరో రూ. 2.60 కోట్లతో సెంట్రల్ డివైడర్, వీధి దీపాలు, సుందరీకరణ తదితర పనులు చేపట్టినట్లు వివరించారు.

ఆత్మకూరు ప్రజలు జాతీయ రహదారిని చేరుకునేందుకు గతంలో ఇరుకైన రహదారి, గుంతల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొనేవారని, ముఖ్యంగా స్థానికులు, విద్యార్థులు, రైతులకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ రహదారిని అభివృద్ధి చేసినట్లు తెలిపారు. రహదారి సమీపంలోని ఆలయంలో కొలువైన 50 అడుగుల ఆంజనేయస్వామి విగ్రహం ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని ఈ రహదారికి 'వాయుపుత్ర మార్గ్'గా నామకరణం చేస్తున్నట్లు వెల్లడించారు.

రాష్ట్రవ్యాప్తంగా పల్లె పండుగ కార్యక్రమాల ద్వారా గ్రామీణ రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. పల్లె పండుగ 1.0, 2.0 కార్యక్రమాల కింద 9 వేల కిలోమీటర్లకు పైగా సీసీ రోడ్లు నిర్మించామని, మరో 10 వేల కిలోమీటర్ల బీటీ రోడ్ల పనులకు అనుమతులు ఇచ్చామని వివరించారు. పల్లె పండుగ 3.0 కింద మరో 6 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు, 9,500 కిలోమీటర్ల బీటీ రోడ్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. వ్యవసాయ క్షేత్రాలకు రాకపోకలు సులభతరం చేసేందుకు 161 డొంక రోడ్ల నిర్మాణానికి కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.

ఆత్మకూరు అభివృద్ధికి సంపూర్ణ సహకారం: పవన్ కళ్యాణ్

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, ఆత్మకూరు ఎమ్మెల్యే శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి విజ్ఞప్తులపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించారు. ఆత్మకూరు మెట్ట ప్రాంతంలో తాగునీటి సమస్య పరిష్కారానికి జల్ జీవన్ మిషన్ ద్వారా అవసరమైన చర్యలు చేపట్టాలని, సంగం మండలం వీర్లగుడిపాడు వద్ద పెన్నా నదిపై వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు, తదుపరి చర్యలను వేగవంతం చేయాలని పంచాయతీరాజ్ శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్‌ను ఆదేశించారు. నర్సాపురం నుంచి నాగులపాడు వరకు రహదారి విస్తరణ అంశాన్ని కూడా మంత్రి ప్రస్తావించారు. ఆత్మకూరు ప్రాంత అభివృద్ధికి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.

మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కుమార్తె ఆనం లీలా కైవల్య రెడ్డితో పాటు స్థానిక మహిళా ప్రజాప్రతినిధులను మంత్రి పరిచయం చేయగా, వారిని అభినందించిన ఉప ముఖ్యమంత్రి మహిళా శక్తి ప్రాధాన్యతను ప్రస్తావించారు.

దశాబ్దాల కల సాకారం ప్రజలకు రహదారిని అంకితం చేస్తున్నాం: మంత్రి ఆనం

ఆత్మకూరు ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న బైపాస్ రహదారిని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం ఆనందంగా ఉందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. 201213లో సింగిల్ లేన్ రహదారిగా ప్రారంభమైన పనులు గతంలో పూర్తికాలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని కోరిన తొలి అభ్యర్థనల్లో ఈ రహదారి విస్తరణ ఒకటని పేర్కొన్నారు.

ఉప ముఖ్యమంత్రి రూ. 6.31 కోట్లు మంజూరు చేయడంతో నాలుగు నెలల్లోనే రహదారి విస్తరణ పనులను పూర్తి చేయగలిగామని మంత్రి వివరించారు. అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కింద రూ. 2 కోట్లు, నుడా కింద రూ. 60 లక్షలు సమకూరడంతో మొత్తం రూ. 8.91 కోట్ల వ్యయంతో నాలుగు లేన్ల రహదారి, సెంట్రల్ డివైడర్, లైటింగ్, సుందరీకరణ పనులు చేపట్టినట్లు తెలిపారు.

ఉదయం, సాయంత్రం వాకింగ్ చేసే మహిళలు, స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించి రహదారిని అభివృద్ధి చేశామని చెప్పారు.ఆత్మకూరు మెట్ట ప్రాంతంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు సోమశిల రిజర్వాయర్‌ను ఆధారంగా చేసుకుని జల్ జీవన్ మిషన్ కింద రూ. 500 కోట్ల నిధులు కేటాయించాలని ఉప ముఖ్యమంత్రిని కోరినట్లు మంత్రి తెలిపారు. సంగం మండలం వీర్లగుడిపాడు వద్ద పెన్నా నదిపై వంతెన, కనెక్టివిటీ రోడ్డు నిర్మాణానికి రూ. 25 కోట్లు, నర్సాపురం నుంచి నాగులపాడు వరకు రహదారి విస్తరణకు రూ. 24 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసినట్లు వివరించారు.

గ్రామీణ ప్రాంతాల్లో తొలి విడతగా రూ. 17 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, ఎన్నికల అనంతరం మరో రూ. 14 కోట్ల సీసీ రోడ్లకు నిధులు ఇస్తామని హామీ లభించిందని మంత్రి పేర్కొన్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో సుమారు రూ. 2930 కోట్లతో సీసీ రోడ్ల అభివృద్ధికి అవకాశం ఏర్పడిందన్నారు. ప్రధాన రహదారులు, గ్రామీణ రోడ్లు, తాగునీటి సదుపాయాల అభివృద్ధి ద్వారా ఆత్మకూరు నియోజకవర్గానికి మరిన్ని నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.

ఆత్మకూరు రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేసి, అభివృద్ధి పనులను ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి నియోజకవర్గ ప్రజల తరఫున మంత్రి ఆనం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

సందడిగా సాగిన కార్యక్రమంఆత్మకూరు పట్టణంలో బైపాస్ రహదారి ప్రారంభోత్సవం సందర్భంగా పండుగ వాతావరణం నెలకొంది. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభిమానులు, జనసేన, తెలుగుదేశం, బీజేపీ కూటమి కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్ వర్చువల్‌గా ప్రారంభోత్సవంలో పాల్గొన్న సమయంలో అభిమానులు కేరింతలు, జేజేలతో తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి, మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గార్ల సమక్షంలో రహదారి అభివృద్ధి, ప్రారంభోత్సవ కార్యక్రమం కోలాహలంగా సాగింది.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్య భద్రతకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక భరోసా

**-.ఆత్మకూరు నియోజకవర్గంలో రెండేళ్లలో 1,150 కుటుంబాలకు రూ.10.42 కోట్లకు పైగా ఆర్థిక సహాయం**

**- నేడు మరో 69 కుటుంబాలకు రూ.63.79 లక్షల చెక్కుల పంపిణీ**

నెల్లూరు, అక్టోబర్ 13: జనసముద్రం జిల్లా ప్రతినిధి.

అనారోగ్యంతో బాధపడుతూ ఖరీదైన వైద్య చికిత్సలు చేయించుకుని ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిన పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. పేదల ఆరోగ్య భద్రతకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, వైద్య ఖర్చుల భారంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు.

ఆత్మకూరు పట్టణంలోని అభయాంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన బైపాస్ రహదారి ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.



**ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ**

గత రెండేళ్లలో ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని 1,150 కుటుంబాలకు మొత్తం రూ. 10,42,08,879 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. తాజాగా మరో 69 కుటుంబాలకు రూ. 63,79,000 విలువైన చెక్కులు ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి మంజూరై అందుబాటులోకి వచ్చాయని, వాటినిలబ్ధిదారులకుఅందజేస్తున్నట్లు వివరించారు. అనారోగ్యంతో కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతున్న సమయంలో వైద్య ఖర్చులు భరించలేక పేద కుటుంబాలు అప్పులపాలవుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో



ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందించే ఆర్థిక సహాయం బాధిత కుటుంబాలకు ఎంతో ఊరటనిస్తుందని తెలిపారు. అర్హులైన బాధితులకు అవసరమైన సహాయం అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు.

ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్యం అందక ఏ కుటుంబమూ ఇబ్బందులు పడకూడదన్న లక్ష్యంతో ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తోందని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందుతున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని మెరుగైన వైద్య చికిత్స పొందాలని లబ్ధిదారులకు సూచించారు.

# అత్యంత వైభవంగా ప్రారంభోత్సవం

## ఆత్మకూరు ప్రజల్లో ఎనలేని సంతోషం.





**నెల్లూరు, అక్టోబర్ 13, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సారథ్యంలో ఆత్మకూరు పట్టణ అభివృద్ధిలో మరో కీలక ముందడుగు ఆత్మకూరులో అంగరంగ వైభవంగా వాయుపుత్ర మార్గ్ బైపాస్ రహదారి ప్రారంభోత్సవం

వాయుపుత్ర మార్గ్ బైపాస్ రహదారిని వర్చువల్ విధానంలో శిలాఫలకాన్ని ఆవిష్కరించి ప్రజలకు అంకితం చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పవన్ కళ్యాణ్ పేరుతో ఆత్మకూరు అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ప్రసాదాలను, అయోధ్య శ్రీరాముని ప్రతిమను పవన్ కళ్యాణ్ తరఫున మంత్రి ఆనంకు అందచేసిన వేద పండితులు, ఆనం కుమార్తె లీలా కైవల్య రెడ్డి, స్థానిక మహిళలు ఆద్యంతం ఉత్సాహంగా, ఆహ్లాదభరితంగా కొనసాగిన కార్యక్రమం జాతీయ రహదారి67 నుంచి ఆత్మకూరు బైపాస్ వరకు రూ.8.91 కోట్లతో అభివృద్ధి చేసిన బైపాస్ రోడ్డును అమరావతి నుంచి వర్చువల్ గా ప్రారంభించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గతంలో రెండు వరుసలుగా ఉన్న రహదారిని, మధ్యలో డివైడర్‌తో పాటు సెంట్రల్ లైటింగ్, బ్యూటిఫికేషన్, మెరుగైన రహదారి సదుపాయాలతో నాలుగు వరుసల రహదారిగా అభివృద్ధి చేయడం పట్ల తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్న ఆత్మకూరు పట్టణ ప్రజలు తమ చిరకాల కోరిక నెరవేర్చిన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఆత్మకూరు ప్రజానీకం.

# నెల్లూరులో 100 పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణంలో ముందడుగు.. రూ.134 కోట్లతో టెండర్ ప్రక్రియ ప్రారంభం

**నెల్లూరు, అక్టోబర్ 13, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
స్థానిక అసంఘటిత రంగ కార్మికులకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నిరంతర కృషి

2024 నుంచే వివిధ స్థాయుల్లో ఎంపీ వరుస ప్రయత్నాలు

కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ మన్‌సుఖ్ మాండవీయకు ఎంపీ చేసిన విజ్ఞప్తికి ప్రతిస్పందన ఆస్పత్రి నిర్మాణానికి సంబంధించిన టెండర్ నోటిఫికేషన్ విడుదల చేసిన ఈ ఎస్ ఐ సి

నవంబర్ 3 వరకు బిడ్ల దాఖలుకు అవకాశం

నెల్లూరు జిల్లా కేంద్రంలో 100 పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణ ప్రాజెక్టులో కీలక ముందడుగు పడింది.

ఈ ప్రాజెక్టుకు సంబంధించి రూ.134 కోట్ల టెండర్ విలువతోఈఎస్ఐ కార్పొరేషన్,టెండర్ నోటిఫికేషన్ విడుదల చేసింది. నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి స్థానిక కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రెండేళ్ల పాటు సాగిస్తున్న కృషి, వరుస విజ్ఞప్తుల నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. భారత ప్రభుత్వ ఈ-ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్‌లో 2026 అక్టోబర్ 12న టెండర్ నోటిఫికేషన్ విడుదలైంది.

అసంఘటిత రంగ కార్మికులకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యం నెల్లూరులో 100 పడకల ఈఎస్ఐ ఆస్పత్రి అందుబాటులోకి వస్తే ఈ ప్రాంతంలోని వేలాది మంది అసంఘటిత రంగ కార్మికులకు, వారి కుటుంబాలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయి. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొనే కార్మిక కుటుంబాలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించడంలో ఈ ఆస్పత్రి కీలకంగా నిలవనుంది. కార్మికుల ఆరోగ్య భద్రతకు



మేలు చేకూర్చే ఈ ప్రాజెక్టును కార్యరూపంలోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నిరంతరం ప్రయత్నిస్తున్నారు.

2024 నుంచే ఎంపీ వరుస ప్రయత్నాలు

నెల్లూరులో ఈఎస్ఐ ఆస్పత్రి ఏర్పాటు కోసం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి 2024 ఆగస్టులోనే నెల్లూరు జిల్లా కలెక్టర్ కి లేఖ రాశారు. అనంతరం 2024 నవంబర్ 25న కేంద్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ మన్‌సుఖ్ మాండవీయ ని కలిసి ఆస్పత్రి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆ తర్వాత కూడా ఈ అంశాన్ని నిరంతరం అనుసరిస్తూ 2025 జూలై 23న మరోసారి కేంద్ర కార్మిక శాఖ మంత్రికి లేఖ రాశారు. స్థానిక కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో వివిధ స్థాయిల్లో ఎంపీ గారు చేసిన ఈ ప్రయత్నాలు ప్రాజెక్టు ముందుకు సాగడంలో ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

**కేంద్ర మంత్రికి వినతిపత్రం టెండర్ ప్రక్రియలో ముందడుగు**

ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి 2026 ఆగస్టు 3న కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తో కలిసి న్యూఢిల్లీలో కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ మన్‌సుఖ్ మాండవీయ గారిని త్వరగా టెండర్లు పిలవాలని కోరారు.

నెల్లూరులో 100 పడకల ఈఎస్ఐ ఆస్పత్రికి అనువైన స్థలంతో పాటు, సిబ్బంది క్వార్టర్ల కోసం ఒక ఎకరం స్థలాన్ని ఇప్పటికే కేటాయించినట్లు ఎంపీ వివరించారు. సంబంధిత అధికారుల బృందం స్థలాలను పరిశీలించి అనుకూలంగా ఉన్నట్లు ధ్రువీకరించిందని తెలిపారు. ఈ ప్రాంతంలోని వేలాది మంది కార్మికులకు, వారి కుటుంబాలకు నాణ్యమైన వైద్య సేవలు అందాలంటే టెండర్ల ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని కేంద్ర మంత్రిని కోరారు.

ఎంపీ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి, 100 పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణానికి టెండర్లు పిలవాలని ఈఎస్ఐ డైరెక్టర్ జనరల్‌ను ఆదేశించారు. ఈ నేపథ్యంలో తాజాగా ఆస్పత్రి నిర్మాణానికి సంబంధించిన ప్రాజెక్ట్ కోసం ఈఎస్ఐ కార్పొరేషన్ టెండర్ నోటిఫికేషన్ విడుదల చేసింది.

**నవంబర్ 3 వరకు బిడ్ల దాఖలుకు గడువు**

ఈఎస్ఐసీ విడుదల చేసిన టెండర్ నోటిఫికేషన్ ప్రకారం, 100 పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణానికిసంబంధించినటెండర్లనుఆహ్వానించారు. ఈ టెండర్ విలువ రూ.134 కోట్లుగా ఉంది. బిడ్లు దాఖలు చేయడానికి 2026 నవంబర్ 3వ తేదీ మధ్యాహ్నం 12 గంటల వరకు గడువు ఉంది. దాఖలైన బిడ్లను నవంబర్ 4వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు తెరవనున్నారు. నెల్లూరు ఈఎస్ఐ ఆస్పత్రి ప్రాజెక్టు ముందుకు సాగేందుకు సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# పేద ప్రజల ఆరోగ్యానికి సీఎం సహాయ నిధి వరం

## ఎమ్మెల్యే కార్యాలయంలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయకర్



**నరసాపురం జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**
నరసాపురం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం 134 మంది లబ్ధిదారులకు రూ. 58 లక్షల 78 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ పంపిణీ చేశారు. చెక్కుల పంపిణీ అనంతరం లబ్ధిదారులతో ఆయన ఆత్మీయంగా ముచ్చటించారు. వారి ఆరోగ్య పరిస్థితులను, ఇతర సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పేద ప్రజలకు సీఎం సహాయ నిధి ద్వారా కార్పొరేట్ వైద్యం అందించే దిశగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. కష్టకాలంలో ప్రతి పేదవాడికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన భరోసానిచ్చారు.

# వీరబల్లి మండలం అగ్రిగోల్డ్ బాధితులు 13..14 తేదీలలోబాండ్లు సమర్పించాలి :-ఎస్సై సుస్మిత

**జనసముద్రం వీరబల్లి అక్టోబర్ 13**
కడప జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అగ్రిగోల్డ్ బాధితుల బాండ్ల స్వీకరణ ప్రక్రియలో భాగంగా ఈ నెల 13..14వ తేదీన మంగళవారం .బుధవారం మండలానికి చెందిన బాధితుల నుంచి బాండ్లు స్వీకరించనున్నట్లు వీరబల్లిఎస్సై సుస్మిత తెలిపారు.. బాధితులు కడప జిల్లా ఎస్పీ కార్యాలయం ఎదుట ఉన్న ఆర్.ఎస్.ఐ. కార్యాలయానికి తమ అసలు అగ్రిగోల్డ్ బాండ్లు, అవసరమైన ధ్రువపత్రాలతో హాజరై బాండ్లను నమోదు చేయించుకోవాలని సూచించారు..

ఎస్సై సుస్మిత మాట్లాడుతూ బాండ్ల పరిశీలన సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బాధితులు ముందుగానే అవసరమైన పత్రాలను సిద్ధం చేసుకోవాలని కోరారు..

అసలు అగ్రిగోల్డ్ బాండుతో పాటు దాని స్వీయ ధ్రువీకరణ చేసిన పత్రాలను లేదా జిరాక్స్ పత్రాలను సమర్పించాలని తెలిపారు. పరిశీలన అనంతరం అసలు బాండును తిరిగి అందజేస్తారని వివరించారు. అలాగే బ్యాంకు ఖాతా పుస్తకంలోని మొదటి పేజీ నకలు, బాండుదారుని ఆధార్ కార్డు,



ఓటరు గుర్తింపు కార్డు లేదా రేషన్ కార్డులో ఏదైనా ఒక గుర్తింపు పత్రం, పాన్ కార్డు నకలు, ఒక పాస్‌పోర్టు పరిమాణపు ఫొటో తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు..

బాండుదారుని బదులుగా నామినీ లేదా బంధువులు బాండును సమర్పించే సందర్భాల్లో సంబంధిత గుర్తింపు పత్రాలతో పాటు అవసరమైన అధికార పత్రాలు, బంధుత్వ ధ్రువీకరణ పత్రాలను తీసుకురావాలని తెలిపారు.

బాండుదారుడు మరణించినట్లయితే మరణ ధ్రువపత్రాన్ని సమర్పించాలని పేర్కొన్నారు..

బాండుదారుడు, నామినీ ఇద్దరూ మరణించిన సందర్భాల్లో వారసత్వానికి సంబంధించిన ధ్రువపత్రాలు, ఇతర వారసుల వివరాలు, అవసరమైన అనుమతి పత్రాలను కూడా సమర్పించాల్సి ఉంటుందన్నారు. బాండుపై ఉన్న సంఖ్య, బాండుదారుని పేరు, నామినీ పేరు, సొమ్ము, తేదీ తదితర వివరాలను సంబంధిత రికార్డులతో పరిశీలిస్తామని ఎస్సై తెలిపారు. బాండులో దిద్దుబాట్లు, మార్పులు లేదా అనుమానాస్పద అంశాలు ఉన్నా, గతంలో అదే బాండుపై దరఖాస్తు చేసినా సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు..

వీరబల్లిమండలానికి చెందిన అగ్రిగోల్డ్ బాధితులు కేటాయించిన తేదీన మాత్రమే అవసరమైన అన్ని పత్రాలతో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై సుస్మిత కోరారు. బాధితులకు ప్రక్రియ సజావుగా సాగేందుకు సహకరించాలని, పత్రాల విషయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మేడం కోరారు..

# అమరావతి పార్టీ వెల్దుర్తి మండల అధ్యక్షురాలిగా చల్లా జ్యోతి



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,**
**మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం, అక్టోబర్ 13;**
అమరావతి పార్టీ వెల్దుర్తి మండల అధ్యక్షురాలిగా చల్లా జ్యోతి ని నియమిస్తూ అమరావతి పార్టీ ఏపీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జ్యోతి వర్కింగ్ ప్రెసిడెంట్ నవులూరి శివారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# కనుల పండుగగా అమ్మవారికి ఊంజల సేవ.





**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.13.**
దసరా నవరాత్రలను పురస్కరించుకుని భూ సమేత శ్రీ వేంకటేశ్వరాలయంలో అమ్మవారికి మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఆలయ పండితులు వేద మంత్రోచ్ఛరణ నడుమ ఊంజల సేవను ఘనంగా చేపట్టారు. అనంతరం ప్రత్యేక పూజల్ని నిర్వహించి పల్లకీ సేవను నిర్వహించారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు తదితరులు ఉన్నారు.

# ఆక్వా రైతులకు శుభవార్త ప్రభుత్వ ఆక్వా ల్యాబ్ సేవలు అందుబాటులోకి!

**నెల్లూరు, అక్టోబర్ 13, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఆక్వా సాగును లాభసాటిగా మార్చడం, రైతులకు శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడం లక్ష్యంగా మత్స్యశాఖ ఆధ్వర్యంలో నెల్లూరు మరియు కావలిలో ప్రభుత్వ ఇంటిగ్రేటెడ్ ఆక్వా ల్యాబ్‌లు ఏర్పాటు చేయబడ్డాయి.

ఈ ల్యాబ్‌లలో చెరువుల నీరు, మట్టి, చేపలు మరియు రొయ్యల నమూనాల పరీక్షలు, వ్యాధుల ముందస్తు నిర్ధారణ, బ్యాక్టీరియా పరీక్షలు నిర్వహించబడతాయి. పరీక్షల ఫలితాల ఆధారంగా రైతులకు ఉచితంగా శాస్త్రీయ సాంకేతిక సలహాలు అందించబడతాయి.

పరీక్షల రుసుములు: నీటి పరీక్షలు ఒక్కొక్కటి రూ.50100 వరకు (అన్ని నీటి పరీక్షలకు రూ.700), మట్టి పరీక్ష రూ.210, బ్యాక్టీరియా పరీక్షలు ఒక్కొక్కటి రూ.100.

సేవల వేళలు: సోమవారం నుండి శనివారం వరకు, ఉదయం 9:30 నుండి సాయంత్రం 5:30 గంటల వరకు.

సంప్రదించవలసిన అధికారులు:

పి. లక్ష్మణ్ రావు, సంయుక్త సంచాలకులు, మత్స్యశాఖ: 9440371845

యస్.కె. చాంద్ బాషా, మానిటరింగ్ అధికారి: 9618194006

టి.సున్నిత,మానిటరింగ్ అధికారి: 8978507836

వి ఆక్వా రైతులు, హేచరీ నిర్వాహకులు తమ చెరువులు, హేచరీలలో సమస్యలు తలెత్తినప్పుడు లేదా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ ల్యాబ్‌లను సంప్రదించి పరీక్షలు చేయించుకొని తగిన సాంకేతిక సలహాలు పొందాలని మత్స్యశాఖ కోరుతోంది.

# శ్రీ కొండలమ్మకు సామూహిక కుంకుమార్చనలు, హోమాలు



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.13.**
మండలంలోని వేమవరంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో అమ్మవారికి శ్రీదేవి శరన్నవరాత్రుల మహోత్సవముల్లో భాగంగా మంగళవారం విశేషాభిషేకాలు, సామూహిక కుంకుమార్చనలు, హోమాలను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయగా దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహనరావు(మోహన్), టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కొడాలి రామరాజు దంపతులు, ౖఈఓ ఆకుల కొండలరావు దంపతులు, ధర్మకర్తలు తూము రాజ్యలక్ష్మీ, గుడ్లవల్లేటి వాణి, ముంగం ఆంజనేయులు, కళ్ళేపల్లి సుగుణ శేఖర్, మన్నెం వీర నాగేంద్రరావు, వడ్లమూడి రవీంద్ర బాబు, పెద్దిబోయిన శ్యామలా దేవి, నూతలపాటి లక్ష్మీ పావని, ఎక్స్ అఫీషియో మెంబర్ రుద్రపాక శరశ్చంద్ర శివ సంతోష్ శర్మచే శ్రీ అమ్మవారి దేవస్థానంలో సామూహిక కుంకుమ పూజలను నిర్వహించారు. సహస్రనామ కుంకుమార్చన, శ్రీ గాయత్రీ మూల మంత్రహవనములను చేపట్టారు. అనంతరం భక్తులు అందరికి దేవస్థానము సిబ్బంది ప్రసాదములు అందజేశారు.

# శ్రీ గజలక్ష్మి దేవిగా దర్శనమిచ్చిన కొండలమ్మ...



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.13.**
దసరా నవరాత్రుల్లో భాగంగా వేమవరం శ్రీ కొండలమ్మ తల్లి గజలక్ష్మి దేవిగా మంగళవారం భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# సరస్వతి దేవిగా వీణపాటతో ఆకట్టుకున్న చిన్నారి వైష్ణవి.







**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.13.**
వీణ పాటకు నాట్యం చేస్తూ... సరస్వతి దేవి వేషధారణలో ఈ చిన్నారి భక్తులను అమితంగా ఆకట్టుకుంది. గుడ్లవల్లేరుకు చెందిన 4వ తరగతి చదువుతున్న నంగెడ్డ వైష్ణవి తన నృత్యంతో కైకలూరు శ్యామలాంబ అమ్మవారి సన్నిధిలో దసరా నవరాత్రులలో భక్తులను అలరించిందని వైష్ణవి తల్లిదండ్రులు, గుడ్లవల్లేరు వైష్ణవి క్రీ పాయింట్ అండ్ క్యాటరింగ్ నిర్వాకులు నంగెడ్డ నారాయణ, వరలక్ష్మి మంగళవారం విలేకరులకు తెలిపారు. తమ కుమార్తె నాట్యానికి ముగ్ధులైన దేవస్థానం వారు బహుమతులను అందించారని నారాయణ, వరలక్ష్మి దంపతులు పేర్కొన్నారు.

# కొడాలి నాని ఆశీస్సులతో ప్రజాసేవే లక్ష్యంగా.

## ప్రముఖ పారిశ్రామికవేత్త బొప్పన రాము వెల్లడి.



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.13.**

రాష్ట్ర మాజీ మంత్రి కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) ఆశీస్సులతో ప్రజాసేవ లక్ష్యంగా పేద ప్రజలకు సేవలు అందించనున్నట్లు మంగళవారం ప్రముఖ పారిశ్రామికవేత్త, వైఎస్ఆర్ సీపీ పెంజెంద్ర అధ్యక్షులు బొప్పన రాము పేర్కొన్నారు. మండలంలోని పెంజెంద్ర గ్రామంలో ప్రజాసేవే పరమావధిగా సేవా కార్యక్రమాలను గ్రామస్తులకు అందించినట్లు రాము తెలిపారు. మాజీ మంత్రి కొడాలి నాని సహకార, మార్గదర్శకత్వంలో గ్రామ ప్రజల సంక్షేమాభివృద్ధే లక్ష్యంగా పలు సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. ప్రజల సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యతగా దసరా పండుగ కానుకగా గ్రామంలోని మహిళలకు చీరల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అలాగే క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని ఏసుక్రీస్తుకు ప్రార్థనలు చేసుకునే విశ్వాసులకు వారి సౌకర్యార్థం గ్రామంలోని చర్చిలలో అవసరమైన ఏసీ సదుపాయాల కల్పనకు ఆర్థిక సహాయం అందించే ప్రతిపాదన చేసినట్లు పేర్కొన్నారు. గ్రామంలోని ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు అవసరమైన ప్రాంతాల్లో బావుల ఏర్పాటు దిశగా కృషి చేస్తున్నామని చెప్పారు. గ్రామాభివృద్ధికి కృషి చేసేందుకు ప్రజా సమస్యలను గుర్తించి, వారి అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లే ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలతో మమేకమై, వారి కష్ట సుఖాల్లో తోడుగా ఉంటూ, గ్రామంలోని ప్రతి కుటుంబం సంక్షేమం కోసం నిరంతర కృషి చేయడమే తన ప్రధాన సంకల్పమని బొప్పన రాము తెలిపారు. కొడాలి నాని నాయకత్వ స్ఫూర్తితోడ ప్రజల ఆశయాలకు అనుగుణంగాడ పెంజెంద్ర గ్రామ అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని చెప్పారు. ప్రజాసేవే లక్ష్యం ప్రజల సంక్షేమమే ధ్యేయండ పెంజెంద్ర అభివృద్ధే తన సంకల్పమని బొప్పన రాము తెలిపారు.

# యువతతోనే స్థానిక ఎన్నికల్లో గెలుపు తథ్యం

## – బొప్పన రాము ఆధ్వర్యంలో వైఎస్ఆర్ సీపీలోకి పెద్ద ఎత్తున పెంజెంద్ర యువకులు

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.13.**



యువత ఎటువైపు మొగ్గుచూపితే ఆ రాజకీయ పార్టీ మాత్రమే స్థానిక ఎన్నికల్లో విజయం సాధించడం తథ్యమని ప్రముఖ పారిశ్రామికవేత్త, వైఎస్ఆర్ సీపీ పెంజెంద్ర అధ్యక్షులు బొప్పన రాము పిలుపునిచ్చారు. మండలంలోని పెంజెంద్ర గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి బొప్పన రాము ఆధ్వర్యంలో యువకులు పెద్ద ఎత్తున చేరారు. యువకుల మెడలో పార్టీ కుండలాలను వేసి బొప్పన రాము పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో నిమ్మగడ్డ రాజేష్, నత్త ప్రవీణ్, సరిహద్దు సపత్, నత్త మహేష్ తదితరులు పార్టీలో చేరారు.

కొడాలి నాని ఆదేశాల మేరకు...

మాజీ మంత్రి కొడాలి నాని ఆదేశాల మేరకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, మరింత మంది కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని బొప్పన రాము పిలుపునిచ్చారు.

ప్రజల కోసండ ప్రజల పక్షానడ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# భూ అక్రమార్కులపై చర్యలు తీసుకోండి: బాధిత రైతు తహశీల్దార్ కు పిర్యాదు



**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 13**

గత వైసిపి ప్రభుత్వ హయాంలో మాచర్ల మండలం ఎత్తిపోతల సమీపంలోని సర్వే నెంబర్ 65-బి,65-సి-5 భూమిని వైసిపి నేతలు తనను బెదిరించి కబ్జా చేశారని ఆరోపిస్తూ మాచర్ల తహశీల్దార్ కిరణ్ కుమార్ కు తాళ్లపల్లి కి చెందిన బాధిత రైతు బిట్టు బ్రహ్మయ్య మంగళవారం పిర్యాదు చేశారు.గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అనుచరుడు జింకల వెంకటేశ్వర్లు బెదిరింపులకు దిగి దౌర్జన్యం గా తన భూమిని కబ్జా చేసి ఇతరులకు విక్రయించినట్లు ఇటీవల జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. సర్వేయర్ ఏసురాజు సహకారంతో గతంలో వైసిపి నేతలు తాళ్లపల్లి పరిధిలో భూ ఆక్రమణలకు పాల్పడ్డారని ఆరోపించారు.తన భూమిని వైసీపీ నేతలు కబ్జా చేశారని పిర్యాదు చేస్తే తనపై సర్వేయర్ ఏసురాజు బెదిరింపులకు దిగుతున్నాడని తహసీల్దార్ కు తెలిపారు.సర్వేయర్ పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు

# కనకదుర్గా అమ్మవారికి ప్రత్యేక పూజలు



**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 13**

దసరా శరన్నవరాత్రులను సందర్భంగా విజయపురిసౌత్ లో కనకదుర్గా అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు ఉదయం నుంచే అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. అర్చకులు పవన్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# రజకులపేటలో అన్నపూర్ణాదేవి అవతారంలో అమ్మవారు



**- మూడవ రోజు ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తున్న అమ్మవారు**

**- భక్తి పరవశ్యాన్ని చాటుకున్న గ్రామస్తులు**

**మొగల్తూరు అక్టోబర్ 13**

**జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

మొగల్తూరు మండలం పేరుపాలెం నార్త్ గ్రామం రజకులపేటలో దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు అమ్మవారిని అన్నపూర్ణాదేవి అవతారంలో ప్రత్యేకంగా అలంకరించారు. వివిధ పుష్పాలు, పూజా సామగ్రితో అలంకరించిన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఆసక్తి చూపుతున్నారు. అన్నపూర్ణాదేవి రూపం సకల శుభాలకు ప్రతీకగా భక్తులు భావిస్తారు.

అమ్మవారి కృపతో ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, పాడిపంటల సమృద్ధి కలగాలని భక్తులు ప్రార్థిస్తున్నారు.

నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయ పరిసరాల్లో భక్తిమయ వాతావరణం నెలకొంది.

# దోకిపర్రులో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు







**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.13.**

మండలంలోని దోకిపర్రు మహాక్షేత్రంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా మంగళవారం కొనసాగాయి. సకల ఐశ్వర్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించాలని కోరుకుంటూ భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల సందడి నెలకొంది. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహాక్షేత్రంలో ప్రతిరోజూ ఉత్సవమూర్తులకు అభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు, వాహన సేవలు నిర్వహిస్తున్నారు.

ప్రతిరోజు మహిళా భక్తులకు ప్రత్యేకంగా కుంకుమార్చనలు నిర్వహిస్తున్నారు.

ఆలయ నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ పర్యవేక్షణలో భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. నవరాత్రుల సందర్భంగా ఆలయాన్ని సందర్శించే మహిళా భక్తులకు పసుపు, కుంకుమ, గాజులను ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పీవీ కృష్ణారెడ్డి, సుధా రెడ్డి దంపతులు ప్రతిరోజూ అందిస్తున్నారు.

# మాచర్లలో క్రికెట్ సందడి - ఓల్డ్ టౌన్ కింగ్స్, రెంటచింతల రాయల్స్ ఘన విజయం

**జన సముద్రం న్యూస్ ,**
**పల్నాడు జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 13**

మంగళవారం మాచర్లలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా రెండు మ్యాచ్ లు ఉత్కంఠభరితంగా జరిగాయి.

మ్యాచ్ 26: రింగ్ రోడ్ రాక్స్ జం ఓల్డ్ టౌన్ కింగ్స్ మాచర్ల (ఉదయం మ్యాచ్)

మంగళవారం ఉదయం జరిగిన 26వ మ్యాచ్ లో రింగ్ రోడ్ రాక్స్ మరియు ఓల్డ్ టౌన్ కింగ్స్ మాచర్ల జట్లు తలపడ్డాయి.

ఈ మ్యాచ్ కు ప్రముఖ వైసీపీ నాయకులు ఉప్పలపాడు జానీ టాస్ వేసి ప్రారంభించారు.

మొదట బ్యాటింగ్ చేసిన రింగ్ రోడ్ రాక్స్ 17.3 ఓవర్లలో 92 పరుగులకు ఆలౌట్ అయ్యారు. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన ఓల్డ్ టౌన్ కింగ్స్ మాచర్ల 15.3 ఓవర్లలో 8 వికెట్లు నష్టపోయి 96 పరుగులు చేసి విజయం సాధించారు.

ఈ మ్యాచ్ లో అద్భుత ప్రదర్శన కనబరిచిన ఓల్డ్ టౌన్ కింగ్స్ మాచర్లకు చెందిన ప్రవీణ్ కుమార్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపికయ్యారు. అతనికి సీనియర్ బీజేపీ నాయకులు బొగ్గవరపు మస్తాన్ రావు బహుమతి ప్రధానం చేశారు.




ఈ కార్యక్రమంలో ఎన్ టీవీ రిపోర్టర్ అక్బర్ పాల్గొన్నారు.

మ్యాచ్ 27: రెంటచింతల రాయల్స్ జం నెహ్రూ నగర్ లయన్స్ మాచర్ల (మధ్యాహ్నం మ్యాచ్)

మధ్యాహ్నం జరిగిన 27వ మ్యాచ్ లో రెంటచింతల రాయల్స్ మరియు నెహ్రూ నగర్ లయన్స్ మాచర్ల జట్లు తలపడ్డాయి.

ఈ మ్యాచ్ ను తెలుగుదేశం పార్టీ మాజీ కౌన్సిలర్ మంజుల వెంకటేశ్వర్లు టాస్ వేసి ప్రారంభించారు.




మొదట బ్యాటింగ్ చేసిన రెంటచింతల రాయల్స్ 20 ఓవర్లలో 8 వికెట్లు నష్టపోయి 191 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్ చేసిన నెహ్రూ నగర్ లయన్స్ మాచర్ల 16.3 ఓవర్లలో 111 పరుగులకే ఆలౌట్ అయ్యారు. దీంతో రెంటచింతల రాయల్స్ 80 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.

ఈ మ్యాచ్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా రెంటచింతల రాయల్స్ కు చెందిన కొమర రాజేష్ ఎంపికయ్యారు. అతనికి రాష్ట్ర ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ దారు నాయక్ బహుమతి ప్రధానం చేశారు.

# పుష్పరాజుకు రూ 5000 ఆర్థిక సహాయం అందించిన మానవతా సంస్థ సభ్యులు



**లక్కీరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 13**

మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మండలంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న మేము ఉన్నాము అంటూ పేద ప్రజలకు చేదోడువాదోడుగా మానవతా సభ్యులు నిలుస్తున్నారు మంగళవారం పంచాయతీ ఆఫీసులో పనిచేస్తున్నటువంటి కానాల. పుష్పరాజు కిడ్నీ ,కాలేయ వ్యాధితో బాధపడుతూ ఇబ్బంది పడుతున్న విశయాన్నీ ఆత్మీయ సహకార చైర్మన్ కొలిమి పక్కీరయ్య గుర్తించి కమిటీ దృష్టికి తెచ్చారు. మానవత కమిటీ సభ్యులు పుష్పరాజు ఇంటికి వెళ్లి పండ్లు ఆర్థిక సహాయం కింద రూ.5000/- అధ్యక్షుడు లల్లు యాదవ్, జిల్లా సభ్యులు టి ఉమాపతి రెడ్డి చేతుల మీదుగా అందజేసినారు.

ఈ కార్యక్రమంలో కన్వీనర్ శివయ్య, కోశాధికారి చెన్నం. మనోహర్ రెడ్డి, ఆత్మీయ సహకార చైర్మన్ కొలిమి ఫకీరయ్య పాల్గొన్నారు

# వంటగ్యాస్ రాయితీ జమ లో జాప్యంపై అధికారుల సమీక్ష.

**జన సముద్రం న్యూస్ ,**
**పల్నాడు జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 13**

మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రజాదర్బార్ కార్యక్రమంలో వంటగ్యాస్ వినియోగదారులు తమ రాయితీ నగదు బ్యాంకు ఖాతాలో జమ కాక ఇబ్బందులు పడుతున్నామని ఫిర్యాదు చేశారు.

దీనిపై శాసనసభ్యుల సూచనల మేరకు ఈరోజు మాచర్ల తహశీల్దారు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాచర్ల ఉప తహశీల్దారు (పౌర సరఫరాలు), మండల ఆదాయ తనిఖీ అధికారి మరియు వంటగ్యాస్ పంపిణీ సంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.




సమీక్ష సమావేశం నిర్వహించిన మాచర్ల తాసిల్దార్ బి కిరణ్ కుమార్

సమావేశంలో మొత్తం వంటగ్యాస్ కనెక్షన్లు, రాయితీ కి అర్హులైన వారి జాబితా, రాయితీ మొత్తం జమ కావడంలో జాప్యానికి గల సాంకేతిక కారణాలపై చర్చించారు. సంబంధిత పత్రాలను 24 గంటల లోపు తహశీల్దారు కార్యాలయానికి అందజేయాలని ఆదేశించారు.

అలాగే రాయితీ జమ కాని వినియోగదారుల జాబితాను ఇప్పించాలని కోరుతూ పల్నాడు జిల్లా పౌర సరఫరాల అధికారితో తహశీల్దారు దూరవాణి లో మాట్లాడారు.

వేలిముద్ర ధృవీకరణ సమస్యలు మరియు ఇతర సాంకేతిక సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యను చేపట్టాలని ఉప తహశీల్దారు మరియు మండల ఆదాయ తనిఖీ అధికారిని ఆదేశించారు.

# వెట్టిచాకిరి నిర్మూలనపై ఏలూరు కలెక్టరేట్ లో జిల్లా స్థాయి వర్క్ షాప్

**జనసముద్రం న్యూస్ /ఏలూరు జిల్లా/అక్టోబర్ 13**

ఏలూరు జిల్లా కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి.కె ఐఏఎస్ఆదేశాల మేరకు మంగళవారం వెట్టిచాకిరి నిర్మూలనపై జిల్లా స్థాయి వర్క్ షాప్ కం ట్రైనింగ్ నిర్వహించారు.లేబర్ డిపార్ట్ మెంట్ మరియు చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ (క్రాఫ్) సంయుక్త ఆధ్వర్యంలో బాండెడ్ లేబర్ సిస్టమ్ యాక్ట్ 1976 పై అవగాహన కార్యక్రమం జరిగింది. జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ పి. శ్రీనివాస్ మాట్లాడుతూ... వెట్టిచాకిరి నిర్మూలన, హ్యూమన్ ట్రాఫికింగ్, ఎస్ఓపి, భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 143 పై లైన్ డిపార్ట్ మెంట్లకు అవగాహన కల్పించారు.క్రాఫ్ ప్రోగ్రామ్ డైరెక్టర్ డాక్టర్ పి. ఫ్రాన్సిస్ తంబి మాట్లాడుతూ... ఎస్ఓపి, బి ఎన్ ఎస్ 143, 146 చట్టాలపై వివరించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో బాండెడ్ లేబర్ ను గుర్తిస్తే ఆర్డిఓ,




ఎమ్మార్వో, వీఆర్వోలకు సమాచారం ఇవ్వాలని సూచించారు.డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ ప్యానల్ లాయర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ... బాధితులకు పునరావాసం, విద్య, వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు. ఐజేయం స్టేట్ కోఆర్డినేటర్ జి. తిరుపతిరావు చట్టంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ పిడి పి. శారద, డిసిపిఓ డాక్టర్ సిహెచ్



సూర్య చక్రవేణి, అన్ని మండలాల తహసీల్దార్లు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ పి. వేంకటేశ్వరరావు, విజిలెన్స్ కమిటీ సభ్యులు పూనేమ్ ఆదిత్య, తాడేపల్లి దాసుబాబు, యాలవర్తి ఉమాదేవి, ఎమ్మాని గంగాధరరావు, క్రాఫ్ కోఆర్డినేటర్లు సతీష్, అచ్యుతరావు, వినోద్ కుమార్, జయదీప్, లైన్ డిపార్ట్ మెంట్ల అధికారులు పాల్గొన్నారు.

## ప్రధాని మంత్రి జన్మదిన వేడుకలలో, బిజెపి నిర్వహిస్తున్న ఇలా రోజుల సేవా దివాస్ లో భాగంగా...

- కునూరు మండలం గిరిజన గ్రామాలలో కూరగాయల పంపిణీ.
- వాడపల్లి లక్ష్మణాచార్యులు బిజెపి ఏలూరు జిల్లా ధార్మిక సెల్ కో కన్వీనర్

**కుక్కునూరు, ది. 13.19.2026, జనసముద్రం ప్రతినిధి**

గౌరవ భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా మరియు మోడీ సుపరిపాలన ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బిజెపి పార్టీ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సేవా దివాస్ కార్యక్రమాలలో భాగంగా ఈరోజు ఏలూరు జిల్లా ధార్మిక సెల్ జిల్లా కోకన్వీనర్ వాడపల్లి



లక్ష్మణాచార్యులు కుకునూరు మండలంలోని పలు గిరిజన హరిజన గ్రామాలలో కూరగాయల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ గారు



ప్రధానమంత్రి పదవికి వన్నెతెచ్చారని, ఎప్పటికీ కేంద్రంలో బిజెపి నే ఉంటుంది అని, కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్కిరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్‌లో హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం

**లక్కిరెడ్డిపల్లి,జనసముద్రం న్యూస్ అక్టోబర్ 13, 2026:**

అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఈరోజు ప్రజా చైతన్య సేవా సంఘం (PCSSTI NGO) ఆధ్వర్యంలో హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ప్రజా చైతన్య సేవా సంఘం ప్రాజెక్ట్ మేనేజర్ టీ. స్వాతి మాట్లాడుతూ హెచ్ఐవీ/ఎయిడ్స్ వ్యాప్తి చెందే విధానాలు, వ్యాప్తి చెందని పరిస్థితులు, నివారణ చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై వివరించారు. హెచ్ఐవీపై సరైన అవగాహన కలిగి ఉండటం ద్వారా అపోహలను తొలగించడంతో పాటు, హెచ్ఐవీతో జీవిస్తున్న వారిపట్ల వివక్ష



చూపకుండా గౌరవంగా వ్యవహరించాలని సూచించారు. అలాగే హెచ్ఐవీ నివారణ, పరీక్షలు, చికిత్స సేవల ప్రాధాన్యత,డ్రగ్స్, స్పా మరియు మసాజ్ సెంటర్స్ గురించి వివరించారు.

ఈ సందర్భంగా లక్కిరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి. శోభారాణి మాట్లాడుతూ, హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, నివారణ చర్యలను పాటించాలని సూచించారు.

ఈఅంశంపైప్రజల్లోఅవగాహనపెంపొందించేందుకుఅవసరమైనసలహాలు, సూచనలు అందించారు.

హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణలో ప్రజలందరి భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజలకు సరైన సమాచారం చేరవేయడం అవసరమని కార్యక్రమంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పి సి ఎస్ ఎస్ ఓ ఆర్ డబ్ల్యూ విజయలక్ష్మి, పి ఈ నాగవేణి పాల్గొన్నారు.

## పీఎం లంక గ్రామంలో ఆటోలు, మోటార్ సైకిలు, సైకిల్ పంపిణీ

**నరసాపురం అక్టోబర్ 13 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దత్తత గ్రామమైన పి.ఎం. లంకలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులతో స్థానికులకు ఆటోలు మరియు టీవీఎస్ ఎక్సెల్ మోటార్ సైకిళ్లను పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ , కేంద్ర మంత్రి నరసాపురం ఎంపీ భూపతిరాజు శ్రీనివాస వర్మ , జిల్లా కలెక్టర్ నాగరాణి, టిడిపి ఇంచార్జి పొత్తూరి రామరాజు, రాష్ట్ర కార్యదర్శి కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి చైర్మన్ కొల్లు పెద్దిరాజు, జిల్లా మత్స్యకార అధ్యక్షులు మైలా వసంతరావు,ఆర్డీఓ దాసి రాజు చేతుల మీదుగా



లబ్ధిదారులకు ఈ వాహనాలను అందజేశారు. నిరుపేదలకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచడానికి కార్పొరేట్ సంస్థలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇలా ముందుకు రావడం ఎంతో అభినందనీయమని బొమ్మిడి నాయకర్ కొనియాడారు. ప్రజల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పని



చేస్తున్నాయని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. అనంతరం, తూర్పుతాళ్లు మరియు పి.ఎం. లంక గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జనసైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు హెల్మెట్ వాడటం తప్పనిసరి: ఎమ్మెల్యే కామినేని



**జన సముద్రం న్యూస్ కైకలూరు నియోజకవర్గం**
**ప్రతినిధి :పండు బాబు**

ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం అక్టోబర్ 13 :ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్ కైకలూరు నియోజకవర్గ



శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ కలిదిండి మండలంలోని పడమటిపాలెం గ్రామంలో బజాజ్ షోరూమ్ నూతన కలిదిండి బ్రాంచిని ప్రారంభించి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం నూతన వాహనాలను కొనుగోలు చేసిన కస్టమర్లకు కీ నమూనా అందజేసి వారికీ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతు వాహనదరులు హెల్మెట్ వాడటం తప్పని సరి అని తెలియజేసారు. అందుకే బైక్ షోరూం వారు వాహనాలతో పాటు హెల్మెట్లను అందిస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు పోలీస్ వారికి సహకరిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు , నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొత్తా నాగేంద్ర కుమార్ , ఎన్డీఏ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన ట్రైనీ ఐఏఎస్ అధికారి రోహిత్

### రసాయన ఎరువులు, పురుగుమందులు లేని సాగుతో ఆరోగ్యకరమైన జీవనం



**ఎల్కతుర్తి, అక్టోబర్ 13 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం గోపాలపూర్ గ్రామంలోని ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని ట్రైనీ ఐఏఎస్ అధికారి రోహిత్ మంగళవారం సందర్శించారు.

ఈ సందర్భంగా రైతు కర్రె మురళి ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, ఘన జీవామృతం, ద్రవ జీవామృతం, వివిధ కషాయాల తయారీ, వినియోగం గురించి వివరించారు. క్షేత్రంలోని మామిడి తోట, గోశాలను అధికారి పరిశీలించారు.ప్రకృతి వ్యవసాయం భవిష్యత్తులో ఎంతో అవసరమని, రసాయన ఎరువులు, పురుగుమందులు వినియోగించకుండా పండించిన నాణ్యమైన పంటలు, కూరగాయలు, ఆకుకూరలు, బియ్యం తీసుకోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని రైతు మురళి తెలిపారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల వినియోగం ఆరోగ్యకరమైన జీవన విధానానికి దోహదపడుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో హనుమకొండ డివిజన్ ఏడీఏ ఆదిరెడ్డి, ఎల్కతుర్తి ఏఈఓ పున్నం చందర్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## సూరారం అభివృద్ధికి సహకరించండి.. బండి సంజయ్‌కు గ్రామస్తుల వినతి



- **అక్టోబర్ 25న సూరారంలో ఉచిత మెగా ఆయుర్వేద వైద్య శిబిరం**
- **రామాలయ నిర్మాణానికి రూ.10 లక్షల సాయం అందించాలని విజ్ఞప్తి**

**ఎల్కతుర్తి, అక్టోబర్ 13 (జనసముద్రం):**

స్వాతంత్ర్య సమరయోధుడు దివంగత తంగెడ గోపాల్‌రావు శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఈ నెల 25న సూరారం గ్రామంలో నిర్వహించనున్న ఉచిత మెగా ఆయుర్వేద వైద్య శిబిరం ప్రారంభోత్సవానికి హాజరుకావాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌ను గ్రామస్తులు ఆహ్వానించారు. ఈ ఆహ్వానానికి మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.తంగెడ ఫౌండేషన్, విశ్వ ఆయుర్వేద పరిషత్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9 గంటలకు ఈ శిబిరం నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఎన్‌హెచ్563పై పెండింగ్‌లో ఉన్న అండర్‌పాస్, సర్వీస్ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని మంత్రిని కోరారు.అలాగే గ్రామంలోని శ్రీ కోదండ రామాలయం, శ్రీ ధన్వంతరి మల్టీపర్పస్ హాల్ నిర్మాణానికి గతంలో ఆమోదించిన రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సూరారం గ్రామానికి చెందిన తక్కళ్లపెల్లి సంపత్రావు, భారతీయ కిసాన్ మోర్చా తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు గొంగిడి మనోహర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ జె.శ్రీనివాస్ రెడ్డి, ఆలయ నిర్మాణ సేవా బృంద సభ్యులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణాదేవిగా శ్రీ కుంకుళ్లమ్మ దర్శనం



**జనసముద్రం న్యూస్/ఏలూరు జిల్లా/అక్టోబర్ 13/ద్వారకాతిరుమల**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన శ్రీ కుంకుళ్లమ్మ అమ్మవారి దేవాలయంలో శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మూడవ రోజున అమ్మవారు శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో విశేష పూజలు, కుంకుమార్చన, చండీహోమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయం వద్ద భజన కార్యక్రమాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## నేడు మాచర్ల డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్లో అత్యుత్తమ ఈఎన్ టి సేవలు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, అక్టోబర్ 13;**

మాచర్ల పట్టణం లోని డా.అంజిరెడ్డి హాస్పిటల్ నందు ప్రతి బుధవారం అనుభవజ్ఞులైన డాక్టర్ల తో అత్యుత్తమ ఈఎన్ టి సేవలు కలవు. అలాగే చెవి కి సంబంధించిన చికిత్సలు, ముక్కు కి సంబంధించిన చికిత్సలు, గొంతు పరిశీలన మరియు చికిత్సలు అందుబాటులో కలవు. ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ, ఈఎస్ఐ కార్డులు ద్వారా వైద్య సేవలు (క్యాష్ లెస్) కూడా అందుబాటులో ఉన్నాయి. అనుభవజ్ఞులైన ఈ ఎన్ టి నిపుణులు డాక్టర్ అనురాగ్ రాథోడ్, డాక్టర్ వేపూరి రాజేష్ లచే అత్యుత్తమ సేవలు అందించబడును. రామాటాకీస్ లైన్, మాచర్ల, సెల్.. 8931083108 . డాక్టర్ ప్రియాంక మాచర్ల బ్రాంచ్ నందు 24గం.లు వైద్య సేవలు నిమిత్తం అందుబాటులో ఉండగలరు. మరిన్ని వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు.. పిఆర్వో కోటేశ్వరరావు, సెల్ ఫోన్ నెంబర్.. 7207821230.

## చామండేశ్వరి శరణు శరణు



**దొనకొండ అక్టోబర్ 13 జనసముద్రం :**

మండల కేంద్రంలోని విరాట్ నగర్ లో గల శ్రీ ఆనందాశ్రమంలో దసరా మహోత్సవంలో భాగంగా మూడవరోజు మహా చండేశ్వరి దేవిగా శ్రీ ఈశ్వరి మహదేవి దర్శనమిచ్చారు ఉదయం 6 గంటల నుండి అమ్మవారికి విశేషఅభిషేకాలు ప్రత్యేక అలంకరణ చేసి అమ్మవారికి అష్టోత్తర శతనామావళి సహస్రనామార్చన సామూహిక కుంకుమ పూజ నిర్వహించి కదంబ కట్టె పొంగలి మహానైవేద్యాలు సమర్పించి మహిళలచే సామూహిక హారతులు ఇచ్చారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంనారు వచ్చిన భక్తులకు ఆశ్రమ అర్చకులు మణి బాబు శర్మ తీర్థ ప్రసాదములు అంద చేశారు ఉభయ దాతలు దొనకొండ వాస్తవ్యులు గంగేంద్రం దానం కవిత దంపతులు పెదగుడిపాడు వాస్తవ్యులు మల్లాపురం బ్రహ్మయ్య నాగలక్ష్మి దంపతులు వచ్చిన భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు నాల్గవ రోజు శాకాంబరిగా శ్రీ ఈశ్వరీమహాదేవి దర్శనమిస్తుందని శ్రీ భైరవానంద స్వామి తెలియజేశారు




## అన్నపూర్ణ అలంకారంలో వాసవి మాత

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 13:**

ఒంటిమిట్ట శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి నవరాత్రులలో భాగంగా మంగళవారం మూడవరోజు వాసవి మాత “అన్నపూర్ణాదేవి“ అలంకారంలో దర్శనమిస్తున్నది. పట్టుచీరతో పూలతో శోభాయమానంగా అలంకరించిన వాసవి మాతను అన్నపూర్ణ దేవి అలంకారంలో పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. టెంకాయ కర్పూరం అమ్మవారి సమర్పించి అమ్మవారి అనుగ్రహానికి పాత్రులయ్యారు

రాత్రి 9 గంటలకు మంత్ర పుష్పం, దశ హారతులతో మంగళహారతులు తీర్థ ప్రసాద వినియోగం జరిగింది

## నేడు మాచర్ల డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్లో అత్యుత్తమ ఈఎన్ టి సేవలు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, అక్టోబర్ 13;**

మాచర్ల పట్టణం లోని డా.అంజిరెడ్డి హాస్పిటల్ నందు ప్రతి బుధవారం అనుభవజ్ఞులైన డాక్టర్ల తో అత్యుత్తమ ఈఎన్ టి సేవలు కలవు. అలాగే చెవి కి సంబంధించిన చికిత్సలు, ముక్కు కి సంబంధించిన చికిత్సలు, గొంతు పరిశీలన మరియు చికిత్సలు అందుబాటులో కలవు. ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ, ఈఎస్ఐ కార్డులు ద్వారా వైద్య సేవలు (క్యాష్ లెస్) కూడా అందుబాటులో ఉన్నాయి. అనుభవజ్ఞులైన ఈ ఎన్ టి నిపుణులు డాక్టర్ అనురాగ్ రాథోడ్, డాక్టర్ వేపూరి రాజేష్ లచే అత్యుత్తమ సేవలు అందించబడును. రామాటాకీస్ లైన్, మాచర్ల, సెల్.. 8931083108 . డాక్టర్ ప్రియాంక మాచర్ల బ్రాంచ్ నందు 24గం.లు వైద్య సేవలు నిమిత్తం అందుబాటులో ఉండగలరు. మరిన్ని వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు.. పిఆర్వో కోటేశ్వరరావు, సెల్ ఫోన్ నెంబర్.. 7207821230.



## గాయత్రీ దేవిగా వాసవి కన్యకా పరమేశ్వరి



**జనసముద్రం న్యూస్ / ఏలూరుజిల్లా/అక్టోబర్ 13/ద్వారకాతిరుమల**

ద్వారకా తిరుమల పుణ్యక్షేత్రంలో కొలువై ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి.ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు మంగళవారం అమ్మవారు శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. ఉదయం నుంచే అర్చకులు వేద మంత్రోచ్చారణల నడుమ విశేష అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.సమస్త వేదాలకు మూలశక్తి, జ్ఞానప్రదాయిని అయిన గాయత్రీ దేవి రూపంలో అమ్మవారిని దర్శించుకునేందుకు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు. వాసవి మాత ఉత్సవాలతో ద్వారకా తిరుమల క్షేత్రమంతా ఆధ్యాత్మిక శోభతో వెల్లివిరిస్తోంది.

## కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఉత్సవాలకు పీఆర్కే ని ఆహ్వానించిన దేవస్థాన కమిటీ

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్, అక్టోబర్ 13;**

దసరా నవరాత్రులు సందర్భంగా మాచర్ల పట్టణంలోని కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం జరిగే ఉత్సవాలకు దేవస్థాన కమిటీ వారు మాచర్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ని ఆహ్వానించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో పిఆర్కే ని కలిసి నవరాత్రి ఉత్సవాలకు ఆహ్వానం పలికారు.



Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram